18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## అనంతపురం శ్రీ సత్యసాయి

శనివారం | 04 జనవరి 2025 | పేజీలు 19

స్వయం స్వహాయక సంఘాల సభ్యులు తీసుకున్న

# రుణాలు చెల్లించాలి

**స్వయం సహాయక సంఘాలకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**

**అలా చెల్లిస్తేనే మీకు కొత్తగా రుణాలు వస్తాయి**

**రుణాలు చెల్లించకపోతే డీఫాల్ట్ లో పడతారు.. అది మీకే నష్టం.**



రామగిరి మేజర్ న్యూస్ : రాప్తాడు నియోజకవర్గంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలు నిర్ణీత సమయంలో చెల్లించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఇటీవల రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యుల్లో కొందరు తీసుకున్న రుణాలు చెల్లించడం లేదన్నారు. పైగా ఎమ్మెల్యే చెప్పారని అందుకే చెల్లించడం లేదని ప్రచారం ఎక్కువగా సాగుతోందన్నారు. ఇలాంటి ప్రచారాలు ఎవరూ నమ్మవద్దని ఎమ్మెల్యే సునీత అన్నారు. మూడు మండలాల్లో మొత్తం 3003 స్వయం సహాయక సంఘాలు ఉండగా.. ఇందులో ఏ గ్రేడ్ 1871, బీ గ్రేడ్ 945, సీ గ్రేడ్ 182 ఉన్నాయన్నారు. రుణాలు చెల్లించని గ్రూపులు సీ గ్రేడ్ లోకి వెళ్లాయన్నారు. దీని వలన వారు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. భవిష్యత్‌లో వారికి రుణాలు వచ్చే అవకాశం లేదన్నారు. స్త్రీ నిధి, ఉన్నతి వంటి పథకాల కింద

మిగతా 3లో




# వీరు కదలరు.. వారు మారరు

**అవినీతిని ఆధారాలతో అధికారుల ముందు పెట్టినా చర్యలు శూన్యం**

**విచ్చలవిడిగా అంబులెన్స్‌లను మైనర్లు నడుపుతున్న కళ్ళు మూసుకున్న అధికార యంత్రాంగం**

**ఏదైనా జరిగితే తప్ప కదలము అంటూ అధికారుల మౌనవ్రతం**

**గుంతకల్ రైల్వే ఆసుపత్రిలో ఒక అంబులెన్స్ డ్రైవర్ దే హవా**

**ఆసుపత్రి ముందు అన్ని ప్రైవేట్ అంబులెన్స్‌లు అతనివే ఎవరినైనా రానిస్తే ఒట్టు**

**అంబులెన్స్‌ల రిజిస్ట్రేషన్లు ఇతరుల పేరు మీద ఉన్నా నడుపుతున్నది మాత్రం ఒకరే.**

ఎక్కడైనా సమస్య ఉందని తెలిస్తే వెంటనే వెళ్లి సమస్యను పరిష్కరించే అధికారులను చూసి ఉంటాము. లేదా ఫలానా చోట సమస్య ఉందని సమస్యను పరిష్కరించాలని ఎవరైనా కోరితే వెళ్లి సమస్యను తీర్చే అధికారులను చూసి ఉంటాము. కానీ ఇక్కడ మాత్రం అవినీతిని ఆధారాలతో అధికారుల ముందు పెట్టినా చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేస్తూ సంబంధిత వ్యక్తినే వెనకేసుకుంటూ వస్తున్నారు. ఇది ఇక్కడ జరుగుతున్న తంతు.

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్

**రైల్వే ఆస్పత్రిలోకి ఇతరులను రానిస్తే ఒట్టు :** గుంతకల్లుకు రైల్వే వెన్నెముక లాంటిది. గుంతకల్లులో రైల్వే ఉద్యోగస్తులు అనేకమంది ఉన్నారు. వారికి ఉపయోగపడేందుకు కొన్ని సంవత్సరాల క్రిందట అధికారులు రైల్వే ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. ఎంతో ప్రాముఖ్యత చెందిన రైల్వే ఆసుపత్రిలో కేవలం ఒక ప్రభుత్వ అంబులెన్స్ మాత్రమే ఉన్నది. దానికి ముగ్గురు డ్రైవర్లను ప్రభుత్వం నియమించింది.

02



తోపుదుర్తి చందు

# అరెస్ట్ తప్పదా..?

**మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుడు చందుపై ఎస్పీకి ఫిర్యాదు**

**సీఎం చంద్రబాబు, నారా లోకేష్ పై గతంలో అణుచిత వ్యాఖ్యలు**

**వైఎస్ రాజశేఖర్ రెడ్డి అనుకుని ఉంటే మిమ్నల్ని మొద్దుశీనుతో చంపించే వాడన్న చందు**

**తాజాగా ఎస్పీకి ఫిర్యాదు చేసిన టీడీపీ నాయకులు**

రాప్తాడు, మేజర్ న్యూస్ : రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు తోపుదుర్తి చందు పై చర్యలు తీసుకోవాలని రాప్తాడు తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో అప్పటి టిడిపి అధినేత చంద్రబాబు ఆయన కుమారుడు నారా లోకేష్ పై ఇష్టానుసారం దూషణలకు దిగారు. అవి నేటికీ సోషియల్ మీడియాలో ఉన్నాయి. రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలానికి

మిగతా 3లో

చదువంటే ఇంజనీరింగ్,

# మెడిసిన్ మాత్రమే కాదు!

**వ్యవసాయ రంగం వైపు కూడా యువత రావాలి**

**విద్యా వైజ్ఞానిక సదస్సులో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**6మంది విజేతలకు లక్ష రూపాయలు ప్రకటించిన ఎమ్మెల్యే సునీత**

**రాప్తాడు మోడల్ స్కూల్ అభివృద్ధికి ఎంపీ అంబికా 5లక్షల నిధులు**






రాప్తాడు, మేజర్‌న్యూస్: చదువంటే కేవలం ఇంజనీరింగ్, మెడిసిన్ మాత్రమే కాదని.. ఇంకా చాలా రంగాల్లో రాణించే అవకాశం ఉంటుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రం సమీపంలోని మోడల్ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ, పరిశోధన శిక్షణా సంస్థ, సమగ్రశిక్ష వారు నిర్వహించిన అనంతపురం జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన – 2025లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ మంగ మ్మ, డీఈఓ, డిప్యూటీ డీఈఓ, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

02





## శ్రీ చైతన్యలో సివిల్స్ బ్యాచ్ విద్యార్థుల సత్తా

### అభినందనలు తెలిపిన ఏజీఎం సుబ్బారెడ్డి..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ పాపురాయి శ్రీ చైతన్య ఇంగ్లీషు మీడియం పాఠశాలలో సివిల్స్ బ్యాచ్ విద్యార్థులు యూనిఫైడ్ సైబర్ ఒలంపియాడ్‌లలో వారి సత్తా చాటుకున్నారు. యూనిఫైడ్ సైబర్ వారి నుండి వచ్చిన బహుమతులను ప్రదానం చేయడానికి శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా సుబ్బారెడ్డి యు సి ఓ యొక్క ప్రాధాన్యత, ఒలంపియాడ్స్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం, ఈ పోటి ప్రపంచంలో సైబర్ ఒలింపిడ్ యొక్క విశిష్టత ను విద్యార్థులకు తెలియజేశారు. ఈ పరీక్షలో 67 మంది విద్యార్థులు పాల్గొనగా, 67 మందికి బహుమతులు వచ్చాయి. 18 మందికి జాతీయ స్థాయి బహుమతులు పొందారు. ఈ పోటీలో కె.పల్లవి, సి.మోక్షజ్ఞ ప్రథమంగా రాణించారు. విజేతలకు ఏజీఎం సుబ్బారెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ కరీముల్లా, డీన్లు ఈశ్వర్ రెడ్డి, గంగాధర్, చినబాబు, ప్రైమరీ ఇన్ చార్జ్ వంశీప్రియ, యుసిఓ ఇన్చార్జులు తారాదేవి, నాగార్జున, అధ్యాపక బృందం పాల్గోని పిల్లలందరికి అభినందనలు తెలియజేశారు.

## యువతి మిస్సింగ్ కేసు నమోదు

**పరిగి మేజర్ న్యూస్:** పరిగి మండలం శ్రీరంగరాజులపల్లికి చెందిన చాందిని (24) డిసెంబర్30 నుండి కన్పించడం లేదని ఎస్ఐ రంగడు యాదవ్ తెలిపారు. ఎస్ఐ రంగుడు యాదవ్ మాట్లాడుతూ.. యువతి హిందూపురం ఫైనాన్స్ కంపెనీలో ఉద్యోగం చేసుకుంటూ ఉండేదని సోమవారం సాయంకాలం యువతి నుంచి కనిపించటం లేదని యువతి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి యువతి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

## భావితరాలకు ఆదర్శం ఎస్ఎస్‌బిఎన్ విద్యా సంస్థ




### 80 సంవత్సరాల వసంత్సోవ వేడుకల్లో పూర్వ విద్యార్థులు, పూర్వ ఉపాధ్యాయులకు ఆత్మీయ సత్కారం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** భావితర విద్యార్థులకు ఎస్ ఎస్ బి ఎన్ విద్యా సంస్థ ఆదర్శంగా నిలుస్తుంది పలువురు పూర్వ ఉపాధ్యాయులు పేర్కొన్నారు. శుక్రవారం ఎస్ఎస్‌బీఎన్ కళాశాలలో 80వ వసంతోత్సవాలు వేడుకలు నిర్వహించారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి పలువురు ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ. ఎస్ ఎస్ బి ఎన్ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు దేశ నలుమూలల ఉన్నత స్థానంలో స్థిరపడ్డారంటే.. అది విద్యాసంస్థల గొప్పతనం అన్నారు. అప్పట్లో ఈ విద్యా సంస్థకి బీజం వేసిన సిరివరం ఆదినారాయణ కృషి ఎంతో అభినందిని ఏమన్నారు. ఆయన నాటిన మొక్కె ఈనాడు మహావృక్షమై ఎంతోమంది వేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తోందన్నారు. ఎంతోమంది ఉపాధ్యాయులకు ఉపాధిని కల్పిస్తోందన్నారు. ఎంతో కష్టపడి ఈ 80వ వసంతోత్సవాలు నిర్వహించడం... అదే తరహాలో ప్రతి ఒక్క పూర్వ విద్యార్థి హాజరై విజయవంతం చేయడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఇదే ఒరవడితోనే శని, ఆదివారాల్లో రెండు రోజులపాటు నిర్వహించే జూనియర్ కాలేజీ, డిగ్రీ, పీజీ కళాశాలలో ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### భూ సమస్యల పరిష్కారానికి

# సత్వర చర్యలు

### వైరాంపురం, మైలారం పల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో అపరిష్కృతంగా నెలకొన్న భూ సమస్యలు, భూవివాదాలను పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు, సదస్సులను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉరవకొండ తహశీల్దార్ ఎస్. మహబూబ్ బాషా తెలిపారు. మండలంలోని పెద్ద కౌకుంట్ల పంచాయతీ పరిధిలోని వైరాంపురం, మైలారం పల్లి రెవెన్యూ గ్రామాల్లో గ్రామ సర్పంచ్ ఎస్ అంజలి అధ్యక్షతన శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి భూ సమస్యలు ఉన్నా వాటిని వ్రాతపూర్వకంగా అర్జీల రూపంలో అధికారులకు అందించాలని సూచించారు. వాటిని పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. భూ సమస్యలతో పాటు గ్రామాభివృద్ధికి సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉన్న అధికారులకు తెలపాలన్నారు. గ్రామ సర్పంచ్ ఎస్. అంజలి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం భూముల రీ సర్వే అస్తవ్యస్తంగా చేయడం వల్ల అనేక సమస్యలు చోటు చేసుకున్నట్లు, దీంతో బాధిత రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. ఇలాంటి సమస్యలు పరిష్కరించేందుకు జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులో జరగనున్నట్లు సర్పంచ్ తెలిపారు. వైరాంపురం రెవెన్యూ సదస్సులో 11 అర్జీలు, మైలారం పల్లి రెవెన్యూ సదస్సులో 13 అర్జీలు అధికారులకు అందజేసినట్లు ఆర్ ఐ రామకృష్ణ, వీఆర్వోలు గోపాల్, నాగన్న, లాల్ బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ సర్వే ఉపతహసిల్దార్ పవన్ కుమార్, దేవదాయ శాఖ ప్రత్యేక అధికారి కె. విజయకుమార్, గ్రామ సర్వేయర్ మహబూబ్ బాషా, పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ రేవంత్, డిజిటల్ అసిస్టెంట్ అమరేష్, వెటర్నరీ అసిస్టెంట్ కరీముల్లా, ఏఎన్ఎం రాధిక, తెదేపా నాయకులు ఎంపీటీసీ దేవరాజ్, వి. కేశన్న, గోడి సత్యనారాయణ, నారాయణస్వామి, పి. ఎర్రి స్వామి, వి. ఆదినారాయణ, ఎల్లప్ప రెవిన్యూ సిబ్బంది మారుతి ప్రసాద్, దేవదాయ శాఖ సిబ్బంది పురుషోత్తం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### చదువంటే ఇంజనీరింగ్,

## మెడిసిన్ మాత్రమే కాదు!!

▸▸ మొదటి పేజీ తరువాయి






జిల్లాలోని అన్ని మండలాల్లో నిర్వహించిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన విజేతలుగా నిలిచిన మండలానికి ముగ్గరు చొప్పున ఇక్కడ ప్రదర్శనలు నిర్వహించారు. వీరిలో 6మంది విజేతలకు ప్రకటించారు. ఈ 6మందిలో ఇద్దరు రాష్ట్ర స్థాయికి వెళ్లే అవకాశం ఉంటుంది. విద్యార్థులు ఏర్పాటు చేసిన నమూనాలను ఎమ్మెల్యే సునీత అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6మంది విజేతలను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్టు తెలిపారు. ఏదైనా పోటీల్లో పాల్గొంటే మన శక్తి మేర కష్టపడి మన ప్రతిభ చూపాలని.. జయాపజయాలు వస్తుంటాయి పోతుంటాయని.. కానీ పట్టుదల, శ్రమను మాత్రం విస్మరించవద్దన్నారు. ఒకప్పుడు తాను అనుకోని పరిస్థితుల్లో రాజకీ యాల్లోకి వచ్చానని.. ఆ రోజు భర్తను కోల్పోయి, పిల్లలు కూడా ఇబ్బందులు పడే పరిస్థితుల్లో కఠినమైన పరిస్థితుల్ని చూశానన్నారు. అప్పుడు కష్టాలు తట్టుకున్నాను కాబట్టే ఈ రోజు నిలబడ్డానన్నారు. మరోవైపు విద్యార్థులు చదువుతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ పెంచుకోవాలని సూచించారు. ఏదో కష్టపడి చదివితే సాఫ్ట్ వేర్ ఇంజనీరో, డాక్టరో కావచ్చున్న అభిప్రాయం చాలా మందిలో ఉందన్నారు. ముఖ్యంగా వ్యవసాయం గురించి మనం తినే తిండి గింజలు ఎలా వస్తాయో కూడా యువతకు తెలియకుండా పోతోందన్నారు. అందుకే వ్యవసాయం రంగం గురించి ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. వ్యవసా యంలో రాణిస్తే.. ఉన్నత ఉద్యోగాల కంటే ఎక్కువ సంపాదించవచ్చన్నారు. విద్యా వైజ్ఞానికి సదస్సులో గెలుపొందిన 6మంది విద్యార్థులకు పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ తరుఫున లక్ష రూపాయలు అందిస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత తెలిపారు. మోడల్ స్కూల్లో నెలకొన్న సమస్యల్ని ఉపాధ్యాయు లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కాంపౌండ్ వాల్, సీసీ రోడ్డు, కారిడార్లో కొత్తగా బండలు వేయించడం, ఆట స్థలం చదును చేయించడం, హాస్టల్ రూ ములు, టాయిలెట్స్ రిపేరు వంటివి ఉన్నాయన్నారు. పాఠశాలకు అవసరమైన నిధులు కేటాయించాలని జిల్లా కలెక్టర్‌తోపాటు ఎంపీ అంబికాని కోరగా.. ఆయన వెంటనే ఎంపీ ల్యాడ్స్ నుంచి 5లక్షలు రూపాయలు ప్రకటించారు. ఎంపీకి ఎమ్మెల్యే సునీత ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు కలెక్టర్, ఎంపీలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## వీరు కదలరు... వారు మారరు



▸▸ మొదటి పేజీ తరువాయి

అందులో ఒక డ్రైవర్ ఇదే అదునుగా భావించి ఇతర ఆస్పత్రులకు మరియు ఇతర వ్యక్తులకు చెందిన అంబు లెన్సను ఇతను తీసుకొని రైల్వే ఆసుపత్రి ఎదుట పెట్టుకుంటూ శ్రీ బాలాజీ అంబులెన్స్‌ల పేరుతో వాటిని డ్రైవర్లను పెట్టి నడిపిస్తున్నాడు. అందులో ఒక దానికి మైనర్ ను డ్రైవర్ గా పెట్టి నడిపిస్తున్నాడు. ఆ మైనర్ ఎటువంటి డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా సెల్ ఫోన్లో మాట్లాడుతూ అంబులెన్స్ ను ఇస్తానుసారంగా నడుపుతున్నాడు. దీనిపై ఆధారాలతో కథనం రాసి సంబంధించిన ఫోటోస్ వీడియోలను సంబంధిత అధికారుల ముందు పెట్టిన చర్యలు తీసుకోకుండా మౌనవ్రతంతో ఉన్నారు. ఇందుకు కారణం ఏమై ఉంటుందో వారికే తెలియాలి. ఆ అంబులెన్స్ ల వల్ల అనుకోని ప్రమాదాలు ఏవైనా జరిగితే అది ఎవరి పేరు మీద అయితే రిజిస్ట్రేషన్లు అయినాయో వారికి ఇబ్బంది కానీ ఈ వ్యక్తి మాత్రం తప్పించుకుంటాడు కదా అని ప్రజల గుసగుసలాడుతున్నారు. అంతేకాకుండా ఇతనికి రైల్వే ఆసుపత్రి మరియు వాహనాల తనిఖీ కార్యాలయంలో కొందరు అధికారులు వత్తాసు పలుకుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటాం

#### : మోటార్ వాహనాల తనిఖీ అధికారిఎన్‌వి రాజా బాబు

నిబంధనలు పాటించకుండా ఎవరైనా సరే వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటాము. రైల్వే ఆస్పత్రిలో ఉండే ప్రైవేట్ అంబులెన్స్ లు వివిధ వ్యక్తుల పేరు మీద ఉన్నాయి. వాటిలో కొన్నింటికి టాక్స్ లు కట్టకపోతే ఫైన్ వేసాము. నిబంధనలు పాటించకుండా ఉంటే చర్యలు తప్పనిసరి.



### విలువలకు ప్రతిరూపం

## నేటి దినపత్రిక సూర్య



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** విలువలకు ప్రతిరూపంనేటి దిన పత్రిక సూర్య, విలువలతో కూడిన వార్తలతో సమాజానికి దిశా నిర్దేశం చేస్తుందని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని అన్నారు. సంచలన కథనాలు, సమాజాన్ని చైతన్య పరిచే కథనాలు ఎన్నో ప్రచురిస్తూ సూర్య దిన ప్రతిక ముందుందన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమ ప్రయాణాన్ని మార్చుకుం టూ ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలకు ప్రజలకు సూర్య దినప్రతిక అందిస్తుందని కొనియాడారు.ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా ఎప్పటికప్పుడు వార్తలు ప్రచురిస్తూ పాఠకుల ఆదర అభిమానులు పొందిన ఏకైక పత్రిక సూర్య దినపత్రిక అన్నారు.ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు ఎస్వి రవీంద్రారెడ్డి, పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిశోర వికాసం.. బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది

**విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబనపై అవగాహన కల్పించాలి.**

**రాయదుర్గం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ ఏఎల్ పద్మావతి**



రాయదుర్గం, మేజర్ న్యూస్ : కిశోరి వికాసం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని, అయితే వారికి విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంభనపై అవగాహన కల్పించి, మెరుగైన సమాజం కోసం పాటు పడాలని రాయదుర్గం ఐసీడీఎస్ సీడీపీఓ ఏఎల్ పద్మావతి అన్నారు. స్థానిక డ్వామా కార్యాలయంలో ఆమె అధ్యక్షతన శుక్రవారం మండలానికి సంబంధించిన అన్ని గ్రామాల టీచర్లు, అంగన్ వాడి కార్యకర్తలు, ఏఎన్ఎంలు, మహిళా పోలీసులు, సచివాలయ ఉద్యోగులకు కిశోరి వికాసం పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిశోరి వికాసం సమాజ వికాసమని తెలిపారు. 11 నుండి 18 ఏళ్ల బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూత నివ్వడం మనందరి లక్ష్యమన్నారు. ఇందుకోసం ప్రతి గ్రామంలో బాలికల సంఘాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించడంతో పాటు సమస్యల పరిష్కారానికి కలిసి కట్టుగా కృషి చేద్దామన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించు కోవడం కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె తెలిపారు. అలాగే మానవ అక్రమ రవాణా, మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి వివరించాలన్నారు. బాలికలు అన్ని విధాల ఎదగడానికి విద్య ఎంతో అవసరమని అయితే 10వ తరగతి ఫెయిల్ అయిన వారికి ప్రోత్సాహం అందించకపోవడంతో అర్ధాంతరంగా విద్యను ఆపేస్తున్నారని తెలిపారు. అలాగే ఇంటర్ మీడియట్ చదువుతున్న సమయంలోనే బాల్య వివాహాలు చేసి బాలికల జీవితాలు ఛిద్రం చేస్తున్న వారికి కూడా అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. అలాంటి డ్రాపవుట్స్ ను గుర్తించి తిరిగి చదువుకునేలా ప్రోత్సహించడం, నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్య తదితర వాటితో ఉపాధి అవకాశాలు పెంచి బాలికల్లో మనోస్థైర్యం నింపడమే కిశోరి వికాస ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అలాగే రక్తహీనతను నివారించడం, బాల్య వివాహాలను అడ్డుకోవడం, యోగా, శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించడం, బ్యాడ్ అండ్ గుడ్ టచ్ ల గురించి బాలికలకు వివరించడం ద్వారా వారిలో చైతన్యం నింపాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆవులదట్ల పీహెచ్సీ వైద్యులు రాజేంద్ర ప్రసాద్, ఆరోగ్య బోధకుడు కెంచె లక్ష్మీనారాయణ, వెలుగు ఏపీఎం గోవిందప్ప, ఎస్టీజీ నాగరాజు, విలేజ్ లెవెల్ హెల్త్ ఆఫీసర్ సుధీర్ లు కిశోరి వికాసం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్లు ఈశ్వరమ్మ, అంజినమ్మ, జ్యోతిలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్లు ప్రమీళ, రామాంజినేయులు, అంగన్ వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం, మరియు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు ,ఐకేపీ వెలుగు సీసీలు పాల్గొన్నారు.

## రైతులు సస్యరక్షణ చర్యలతో పంటలను కాపాడుకోవాలి

**జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రైతులు సస్య రక్షణ చర్యలు చేపట్టి తమ పంటలను కాపాడుకోవాలని, దీంతో ఆశించిన దిగుబడులు పొందేందుకు అవకాశం ఉంటుందని జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని మోపిడి రైతు సేవా కేంద్రం పరిధిలోని పొలాల్లో సాగుచేసిన వేరుశనగ, పప్పు శనగ పంటలను జిల్లా వ్యవసాయ అధికారిని ఉమా మహేశ్వరమ్మ వ్యవసాయ అధికారులు, సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమా మహేశ్వరమ్మ మాట్లాడుతూ ప్రస్తుతం వేరుశనగ పంటలో లద్దె పురుగు, ఎర్ర గొంగలి పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని, నివారణ కొరకు పురుగును గమనించిన వెంటనే క్వినాల్ ఫాస్ 2 మి.లి లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. పప్పుశనగ పంటలో వేరు కుళ్ళు తెగులు, ఎండు తెగులు ఉధృతి అధికంగా ఉన్నట్లు, పురుగు నివారణకు వేసవి దుక్కిలో ట్రైకోడెర్మా విరిడిని పశువుల ఎరువుల కలుపుకొని వేసుకో వాలన్నారు. అదేవిధంగా జొన్న పంటతో పంట మార్పిడి చేసుకుంటే మేలన్నా రు. ఈ కార్యక్రమంలో ఆత్మ పిడి మద్దిలేటి, ఏడీఏలు శైలజ కుమారి, శ్రీనివాసులు, నారాయణ నాయక్, మండల వ్యవసాయ అధికారి శుభకర, మండల వ్యవసాయ విస్తరణ అధికారి భరత్ రాజ్, ఎంపీఈఓలు, వ్యవసాయ, ఉద్యాన, పట్టు సహాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తోపుదుర్తి చందు అరెస్ట్ తప్పదా..?

▸ మొదటి పేజీ తరువాయి

చెందిన పరుశురాం, కనగానపల్లి మండలానికి చెందిన విజయ్ కుమార్ ఇవాళ జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ను వ్యక్తిగతంగా దూషించడమే కాకుండా వైషమ్యాలు సృష్టించే విధంగా ప్రకాష్ రెడ్డి సోదరుడు చందు వ్యాఖ్యలు చేశారని ఆయనపై చర్యలు తీసుకోవాలని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. చందు కొంతమంది సమక్షంలో రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయం వేదికగా చెప్పరాని భాషలో చంద్రబాబు, లోకేష్‌పై దూషణలకు దిగారు. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి అనుకొని ఉంటే ఆ రోజే మొద్దుశీనుతో మిమ్మల్ని చంపించే వాడని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రిని ఆయన కుమారుడిని, వారి కుటుంబాన్ని అవమానీయ పద్ధతిలో నిందిస్తూ, అవమానిస్తూ, బెదిరిస్తూ, రాజకీయ పార్టీల కార్యకర్తల మధ్య వైషమ్యాలను సృష్టించే విధంగా వీడియో చేసిన విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. అప్పట్లో మాట్లాడిన వీడియోని పెన్ డ్రైవ్ ను ఫిర్యాదుతో పాటు అందజేశారు. ఇప్పటికే వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధులపై పెద్ద ఎత్తున కేసులు నమోదవుతున్న నేపథ్యంలో.. తాజాగా తోపుదుర్తి చందు పై చేసిన ఫిర్యాదును పోలీసులు సీరియస్‌గా తీసుకుంటే అరెస్టులు తప్పవని భావిస్తున్నారు.

## స్వయం స్వహాయక సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలు చెల్లించాలి

▸ మొదటి పేజీ తరువాయి

కేవలం రూపాయి వడ్డీకే రుణాలు అందిస్తున్నారన్నారు. మరోవైపు ఎస్సీ, ఎస్టీలకు సున్నా వడ్డీకే రుణాలు అందిస్తోందన్నారు. ప్రస్తుతం వీటిలో చాలా మంది రుణాలు చెల్లించలేదన్నారు. ఇలా రుణాలు చెల్లించపోవడం వలన కొత్తగా రుణాలు వచ్చే అవకాశం ఉండదన్నారు. దీని వలన గ్రూపులు డీఫాల్ట్ లోకి పడుతాయన్నారు. కొంత మంది యానిమేటర్స్ గ్రామాల్లో ఉన్నప్పటికీ స్వయం సహాయక సంఘాలకు ఈ విషయాలపై అవగాహన కల్పించడంలో విఫలమవుతున్నారన్నారు. యామినేటర్స్ కచ్చితంగా స్వయం సహాయ సంఘాల సభ్యులకు ఎప్పటికప్పుడు చెల్లించాల్సిన రుణాలు, కొత్తగా వచ్చే వాటి గురించి తెలియజేయాలన్నారు. క్రమం తప్పకుండా చెల్లింపులు చేసి ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ఈ కార్యక్రమానికి ఏపీ ఎం వెంకటప్ప . హేమలత. నాగేంద్ర. రామగిరి వెలుగు సీసీలు. నాగసముద్రం సోమశేఖర్. పోతులయ్య. కిష్టప్ప. మల్లికార్జున. టిడిపి సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు. మాజీ ఎంపీపీ పరంధామ యాదవ్. మండల కన్వీనర్ సుధాకర్. టిడిపి మండల ఉపాధ్యక్షుడు. ఎస్ ఆంజనేయులు. నీటిపారులతో ఉపాధ్యక్షుడు. పేపర్ శ్రీనివాసులు టిడిపి నాయకుడు గుర్రం శ్రీనివాసులు పూజారి అక్కులప్ప. వై నాగరాజు. బెస్త మనోహర్. గంగిరెడ్డి. క్రాంతి తదిత టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ శ్రీనివాసులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : స్థానిక పోలీస్ స్టేషన్ ను గుంతకల్లు డివిజన్ డిఎస్పి శ్రీనివాసులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అలాగే సంవత్సరానికి ఒకసారి తనిఖీ లో భాగంగా పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి స్టేషన్ కు సంబంధించిన కేసులను రికార్డులను పరిశీలించి, క్రైమ్ స్థితిగతులను ఎస్ఐ శివ ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డి.ఎస్.పి మాట్లాడుతూ ఎవరైనా గ్రామాల లో శాంతి భద్రతలకు విఘాతము కల్పించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే అసాంఘిక శక్తులపై నిఘ ఉంచి అడ్డుకట్టు వేస్తామని, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్సైకి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ తనిఖీల భాగంగా డీఎస్పీ శ్రీనివాసులు వెంట ఉరవకొండ రూరల్ సీఐ చిన్న గౌస్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ మద్దతు ధరకే కంది దిగుబడులు అమ్ముకోవాలి

**విడపనకల్లు మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా రైతులు సాగుచేసిన తమ కంది పంట దిగుబడులను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే అమ్ముకోవాలని, బహిరంగ మార్కెట్లో దళారులకు అమ్మి ఎవరు నష్టపోవద్దని మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య రైతులకు సూచించారు. నియోజకవర్గ పరిధిలోని విడపనకల్ మండలం వేల్పుమడుగు రైతు సేవ కేంద్రాన్ని ఏవో హెచ్ పెన్నయ్య శుక్రవారం సందర్శించారు. రైతు సేవ కేంద్రం పరిధిలో కంది పంట కోతలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఇప్పటికే కంది పంటను తొలగించిన రైతులు తమ దిగుబడులను ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవాలని తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.7750లు ఉన్నట్లు రైతులు గమనించాలని, బహిరంగ మార్కెట్లో తక్కువ ధరకు కంది దిగుబడులు దళారులకు అమ్మి నష్టపోవద్దని సూచించారు. రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో పంట వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి రాఘవేంద్ర, రైతు సేవా కేంద్రం సిబ్బంది కుళాయి నాయక్, వెటర్నరీ అసిస్టెంట్ మహేష్, గ్రామ సర్పంచ్ జనార్ధన్, రైతులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు జరగకుండా చూడడం మనందరి బాధ్యత



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలోని పాత గుంతకల్లు వాల్మీకి కళ్యాణమండపం నందు కిషోరి వికాస్ ట్రైనింగ్ గుత్తి హెచ్డి ప్రాజెక్టు అధికారి ఢిల్లీశ్వరి ఆధ్వర్యంలో జరిగినది, ఈ ట్రైనింగ్ లో బాల్య వివాహాలు జరగకుండా చూడడం అందరికి బాధ్యత అని చెప్పారు. ఎక్కడ కూడా బాల్య వివాహానికి జరగకుండా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్టు అధికారి మోహన్, సిహెచ్ఓ వాని, జూనియర్ కళాశాల నాగమణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్ప, శ్రీదేవి, నెలగొండ హెచ్ఎం పుండరీకాక్ష, నరసాపురం హెచ్ఎం శ్రీనివాస్, సిడిపిఓ ఢిల్లీశ్వరి, సూపర్‌వైజర్ కృష్ణవేణి, షహిదా, పట్టణంలోని ప్రతి సచివాలయం పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎంఎస్, ఎఎన్ఎంఎస్, ఎడబ్ల్యుఖ్యుఎస్, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీ శ్రీనివాసులును మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీపీ పెద్దన్న, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : గుంతకల్లు డివిజన్ డిఎస్పి శ్రీనివాసులును మరియు సీఐ ఎస్ చిన్న గౌస్ శుక్రవారం బెలుగుప్ప పోలీస్ స్టేషన్ తనిఖీకి వచ్చిన సందర్భంగా మండల ఎంపీపీ పెద్దన్న, టిడిపి నాయకులు జిల్లా కార్యదర్శి మల్లికార్జున, తనిఖీ వచ్చిన పోలీస్ అధికారులు డిఎస్పి శ్రీనివాసులు సీఐఎస్. చిన్నగౌస్ లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి పూలమాలవేసి శాలువాతో సన్మానించారు. అనంతరం డి.ఎస్.పి ఎంపీపీని, టిడిపి నాయకులను మండల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

కుందుర్పి, మేజర్ న్యూస్ : మండలం వ్యాప్తంగా ఎస్మే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్ని విలువలబడుల్లో శుక్రవారం చదువులతల్లి సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. మనదేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం స్త్రీలకు చదువుకునే స్వేచ్ఛ హక్కులేదని సావిత్రిబాయి పూలే ఎన్నో విమర్శల నడుమ చదువుకుని అప్పట్లోనే 52 స్కూల్స్ నిర్మించి స్త్రీలకు కూడ పురుషులతో సమానంగా చదువుకునే హక్కు ఉందని నినదించారని, ఈరోజు స్త్రీలు చదువుకుని అన్ని రంగాలలో ఉన్నతస్థాయిలో సేవలందిస్తున్నారని, ఇందుకు పునాదివేసింది. మహాతల్లి సావిత్రిబాయి పూలే విద్యార్థులకు తెలియజేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో విలువల బడుల



ఉపాధ్యాయులు అనిత, నాగరాజు, కావ్య మంజుల, ఆశలక్ష్మి, దిలీప్, మంజునాథ్, నాగరాజు, చాందిని, వరలక్ష్మి, హనుమంత రాయుడు, బండి రఘు, సౌమ్య, మల్లికార్జున, కో ఆర్డినేటర్ లు శ్రీకాంత్, రఘువీరా విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# త్వరితగతిన మరమ్మతులు పూర్తి చేయండి

### నగర మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా త్వరితగతిన మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులకు నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం ఆదేశించారు. నగరానికి త్రాగు నీరు అందించే పైప్ లైన్ లీకేజీ కావడం తో జరుగుతున్న మరమ్మతుల పనులను శుక్రవారం మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కొగటం విజయ భాస్కర్ రెడ్డి,ఇంచార్జ్ కమీషనర్ రామలింగేశ్వర్ లతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని నీటి సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మరమ్మతులు అనంతరం నీటి పరీక్షలు నిర్వహించి ప్రజలకు అందించాలన్నారు.నీటి లికేజీలు అరికట్టి త్రాగునీరు వృధా కాకుండా చూడాలని ఆదేశించారు. వేసవి కాలంలో మోటార్లు కాలిపోతే స్టాండ్ బై మోటార్ ను అందుబా టులో ఉంచుకుని వెంటనే సమస్య పరిష్కరించాల న్నారు. మేయర్ వెంట కార్పొరేటర్లు అబుసాలేహా, సైఫుల్లా బేగ్,కమల్ భూషణ్,రహంతుల్లా, ఈఈ రాధా కృష్ణ,డిఈ నరసింహులు, ఏఈ రాజశేఖర్ రెడ్డి, ట్యాప్ ఇన్‌స్పెక్టర్ మహబూబ్ బాషా, వైసీపీ నాయకులు,కాకర్లశీనా పాల్గొన్నారు.

# నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నేటి దినపత్రిక సూర్య 2025 సంవత్సర క్యాలెండర్‌ను అనంతపురము రూరల్ ఎంపీడీవో కార్యాలయం లో ఎంపీడీవో దివాకర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దివాకర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు గుర్తించి వెలుగులోకి తీసుకురావడంలోనూ... ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో పత్రికలు కీలకపాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. ప్రభుత్వానికి, అధికారులకు, ప్రజలకు వారధిగా ఉంటూ సూర్యదినపత్రిక మంచి వార్తలను ప్రచురిస్తోందని కొనియాడారు. భవిష్యత్తులో సూర్యదినపత్రిక మరింత దినదినాభివృద్ధి చెందాలని కోరుకుంటూ పత్రిక యజమన్యానికి,పాత్రికేయులకు ఎంపీడివో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ ఏవో శ్రీనివాసులు, ఈవోఆర్డీ వెంకటనాయుడు, పంచాయితీ కార్యదర్శులు మహమ్మద్ రఫి, రవీంద్ర, గోవిందురాజులు, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# కక్కలపల్లి పంచాయతీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

### పంచాయతీ కార్మికులకు పరికరాలు పంపిణి చేసిన పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంత పురము రూరల్ మండలం కక్కలపల్లి పంచాయితీ కార్యదర్శి యు.హిదయ తూల్లాకు శుక్రవారం స్థానిక గ్రామ పంచా యితీలో కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులు, పంచాయితీ పారిశుద్య కార్మికులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామ పంచాయితీ కార్మికులకు గ్లౌజులు, స్ప్రాన్సర్లు, పరికరాలను పంచాయితీ కార్యదర్శి పంపిణి చేశారు. ఈ కార్యక్రమములో సచివాలయ ఉద్యోగులు, స్థానిక నాయకులు ఈడిగ సూరి, రంగనాయకులు, భాస్కర్, అక్బర్, బాబు, కటిక నాగన్న, సురేష్, రాము ,రవి పాల్గొన్నారు.

# వెల్డన్ సుంకర నవని...

### పర్యావరణ పరిరక్షణ పట్ల అభినందనలు తెలిపిన మంత్రులు సత్య కుమార్, బీసీ జనార్దన్ రెడ్డి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఏక్ పెడ్ మాకినాం కార్యక్రమం స్ఫూర్తితో అనంతపురం కేంద్రీయ విద్యాలయం విద్యార్థిని సుంకర నవీని పర్యావరణ పరిరక్షణ పట్ల చూపుతున్న శ్రద్ధ నిరూపమానమని రాష్ట్ర మంత్రులు సత్య కుమార్ యాదవ్, బిసి జనార్ధన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. శుక్రవారం సుంకర నవని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం వెలగపూడి లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి లను కలిసింది. భారత ప్రధాని నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ పర్యావరణ అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ఏక్ పెడ్ మాకేనామ్, వన మహోత్సవం కార్యక్రమాలలో భాగంగా కరవ జిల్లా అయిన అనంతపురంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు స్వయంగా 45 మొక్కలు నాటడంతో పాటు, వెయ్యికి పైగా మొక్కలు పంపిణీ చేయడం పట్ల వారు





హర్షం వ్యక్తం చేస్తూ నవనీని ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలు అందిస్తామని ప్రోత్సహించారు.

# ఆర్.ఎం.పి వైద్యం వికటించి వివాహిత మృతిపై ఆసుపత్రి సీజ్

### కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఆర్ఎంపీ వైద్యం వికటించడంతో వివాహిత మృతి చెందిన సంఘటనతో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించారు. నేటి దినపత్రిక సూర్య కథనంతో వారిలో చలనం వచ్చింది. పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్.ఎం.పి వైద్యులపై కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి వెల్లడించారు. జిల్లాలోని రాయలప్పదొడ్డి గ్రామానికి చెందిన జ్యోతిబాయి అనే వివాహిత మృతి చెందిన సంఘటనకు సంబంధించి కారకుడైన ఆర్.ఎం.ప క్లినిక్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు శుక్రవారం సాయంత్రం సీజ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఇష్టానుసారంగా వైద్యం అందిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలను కూడా ఆర్ఎంపి వైద్యుల వద్దకు వైద్యం కోసం వెల్లరాదని సూచించారు. ప్రధానంగా ఇష్టమొచ్చినట్లు వైద్య సేవలను అందిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారిపై కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు. భూప సముద్రం లోని ఆర్ఎంపి క్లినిక్ ను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవిశంకర్, బ్రహ్మసముద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ కుమా ర్, గుమ్మగట్ట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది త్యాగరాజు గంగాధర్ తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య కథనానికి స్పందన

### విద్యా ఉద్యమ జ్యోతి

# " సావిత్రిబాయి పూలే"

### మహిళా ఉపాధ్యాయ దినోత్సవంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** 18వ శతకం లో సాంప్రదా యాల పేరుతో ఇంటికే పరిమి తమైన మహిళల్లో విద్యా ఉద్యమ జ్యోతిని వెలిగించిన తొలి మహిళా ఉపాధ్యాయు రాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొ న్నారు. పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో హెచ్ఎం జయప్రద అధ్యక్షతన సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకుని జరుపుకున్న మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సావిత్రీబాయి పూలే చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలేను వివాహం చేసుకున్న అనంతరం విద్యాభ్యా సం చేసిన సావిత్రిబాయి కుల వ్యవస్థ నిర్మూలనకు, పీడిత ప్రజలకోసం ఉద్యమించారని పేర్కొన్నారు. మొదటి మహిళా ఉపాధ్యాయినిగా బాలికా విద్యకు ఆమె శ్రీకారం చుట్టారని తెలిపారు. తన జీవితాన్ని సైతం త్యాగం చేసి విద్యాబోధనకు, బాలికలకు అంకితమైన సావిత్రిబాయి పూలే బాటలో నేటి ఉపాధ్యాయులు నడవాలన్నారు. సమాజంలోని నిరక్షరాస్యులైన తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, తమవంతుగా బాలికా విద్యకు కృషిచేయాలన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో 1426 మంది బడిబయటి ఆడ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి తనవంతుగా సహకారం అందించానన్నారు. సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకుని మహిళా ఉపాధ్యాయులు కూడా బాలిక విద్యకు అత్యధిక ప్రాధాన్యత కల్పించి, వారిని ఉన్నత శిఖరాల్లో చేర్చడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మహిళా ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు, కౌన్సిలర్ ప్రశాంతి, మాజీ కౌన్సిలర్ బండి భారతి మరియు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారంలో

# ఎమ్మెల్యే దగ్గుపాటి మార్క్

### ప్రజలు సమస్య ఉందని చెప్పిన వెంటనే తక్షణమే స్పందన

### తాజాగా మోమిన్ స్ట్రీట్ పాతబడిన ఇంటి గురించి ఎమ్మెల్యే దృష్టికి తెచ్చిన స్థానికులు

## వెంటనే నేలమట్టం చేయించి స్థానిక సమస్య తీర్చిన ఎమ్మెల్యే దగ్గుపాటి




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మార్క్ స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజలు ఆయన దృష్టికి సమస్య ఉందని చెబితే చాలు.. వెంటనే దానికి పరిష్కారం చూపిస్తున్నారు. తాజాగా డిసెంబర్ 31న ఎమ్మెల్యే దగ్గుపాటి 20వ డివిజన్ లోని మోమిన్ స్ట్రీట్ కు పింఛన్ల పంపిణీ కోసం వెళ్లారు. అయితే కాలనీలో ఒక ఇల్లు ఖాళీగా ఉండి పాడబడిపోయింది. దీనిని ఎవరూ పట్టించుకోకపోవడంతో అది పాములకు నిలయంగా మారిందన్నారు. తరచూ ఇంటి నుంచి పాములు వస్తున్నాయని, చిన్న పిల్లలు అటుగా వెళ్లినప్పుడు ఏం జరుగుతుందోనన్న భయాందోళన ఉందని మాజీ కోఆప్షన్ నెంబర్ షరీనా, మైనార్టీ నాయకుడు ఇమ్రాన్, స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపల్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ఇవాళ స్థానిక టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఇంటిని మొత్తం నేల మట్టం చేయించి, చదును చేయించారు. దీంతో కాలనీ వాసులంతా ఊపిరి పీల్చుకున్నారు. చాలా రోజులుగా ఉన్న సమస్యకు ఎమ్మెల్యే దగ్గుపాటి పరిష్కారం చూపించారని వారు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజలు పెద్ద ఎత్తున సమస్యలు చెబుతున్నారు. వాటిన్నింటికీ ఆయన స్పందిస్తున్న తీరు పై అంతా ప్రశంసలు కురిపిస్తున్నారు.

## మరూరు చిన్న కదరయ్య స్వామి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డి.ఎస్.పి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : మరూరు చిన్న కదరయ్య స్వామి నూతన సంవత్సర క్యాలెండర్ ను అనంతపురం రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్లు గురువారం రాప్తాడు మండల కేంద్రంలోని స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మరూరు చిన్న కదరయ్య స్వామి ఆలయ పూజారి చెన్నకేశవులు ఆలయ విశిష్టతను ప్రజలకు తెలియజేసేలా నూతన సంవత్సర క్యాలెండర్ ను విడుదల చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి భక్తాదులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే..

### - బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్ బాబు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : గొప్ప సంఘ సంస్కర్త, మహిళా సాధికారత కోసం కృషి చేసిన తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్ బాబు పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నగరంలోని పాతవూరులో గల వాల్మీకి పాఠశాలలో భాస్కర్‌బాబు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. సంఘ సంస్కర్త, మహిళా సాధికారత కోసం, విద్యా వ్యాప్తి కోసం సావిత్రి బాయి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయురాళ్లకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి డీకే రామలింగం, అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, జిల్లా యువజన అధ్యక్షుడు మనోజ్ కుమార్, జిల్లా విద్యార్థి అధ్యక్షుడు కేశవ్ గౌడ్, విద్యార్థి నగర అధ్యక్షుడు భరత్ యాదవ్, యువ నాయకుడు గౌతమ్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



హిందూపురం మేజర్ న్యూస్:- సామాజిక సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయీ పూలే జయంతి ని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఎస్ డి జి ఎస్ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ ఈ కార్యక్రమంలో ఎస్‌టిజి ఎస్ కళాశాల ఉపాధ్యాయులు, ఎన్ఎస్ఎస్పిఓ రాజన్న, ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు హసేన్, ఆఫ్రీద్, విశ్వనాథ్, నరసింహమూర్తి, హుస్సేన్, ఇంతియాజ్ ,మంజునాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



తనకల్లు, మేజర్ న్యూస్: మండలంలోని దేవళం తాండ ప్రాథమిక పాఠశాలలో భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాయులైన సావిత్రిబాయి పూలే జయంతిని పాఠశాల పిల్లల నడుమ ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా సావిత్రిబాయి పూలే మహిళలకు చేసిన సేవలను గురించి పిల్లలకు తెలియజేయడం జరిగింది. సంఘసంస్కర్తగా మహిళల పట్ల ఆమెకు ఎనలేని కృషి చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలీ తెలియజేశారు. ప్రతి సంవత్సరం జనవరి 3న మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా గుర్తించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివశంకర్, అరుణమ్మ, త్రివేణి, సుజాత పాల్గొన్నారు.

## కిశోర వికాసంపై అవగాహన కార్యక్రమం




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని మహిళా ప్రాంగణంలో కిషోర్ వికాసం పై అవగాహన కార్యక్రమాన్ని అనంతపురం అర్బన్ సిడిపిఓ లలితమ్మ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలకు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి, ఉపాధ్యాయులకు కిషోర్ వికాసం యొక్క ప్రాధాన్యత కిషోరి వికాసం ఆవశ్యకతను గురించి ఆమె వివరించారు. ప్రతి ఒక్కరూ కిషోరి వికాసంపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీనరసమ్మ పాల్గొన్నారు.

## శ్రీశైలానికి నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ

**మడకశిర, మేజర్ న్యూస్ :** ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పనిచేస్తోందని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని . వైయస్సార్ కూడలి వద్ద ఉభయ రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన శ్రీశైల దేవస్థానానికి బస్సు సర్వీసులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాట్లాడుతూ, మడకశిర నుండి రెండు నూతన బస్సులను శ్రీశైలం కు నడుపుతారన్నారు. మడకశిర నుంచి శ్రీశైలానికి వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం బస్సులను కేటాయించామని ఆయన తెలిపారు.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ రామ సుబ్బయ్య శ్రీశైలం భక్తులకు సూచించారు. . ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర




కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, డిపో మేనేజర్ రామ సుబ్బయ్య , తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేరం చేస్తే చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరు

- జిల్లా ఎస్పీ పి.జగదీష్ - జిల్లాలో పెరుగుతున్న శిక్షలు.. నేరస్తుల్లో గుబులు, వణకు
- గత ఏడాది 2024 సం.లో ... 900 పైగా శిక్షలు వెలువరింపు...
- 78 కీలక కేసుల్లో 98 మందిపై కఠిన కారాగార శిక్షలు
- దర్యాప్తుల్లో పోలీసుల మెరుగైన నాణ్యత ప్రమాణాలు... ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం జోడింపు
- నేరాలు చేయాలనుకునే వారి వెన్నులో చలి పుట్టేలా కోర్టు తీర్పులు- శిక్షలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్షలు నుండి తప్పించుకోలేరని జిల్లా ఎస్పీ పి.జగదీష్ స్పష్టం చేశారు. పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తామన్నారు... క్షణికావేశంలో చేసిన నేరాలకైనా, శిక్షలు తప్పవని అందరూ గమనించాలి. ఇటీవల జిల్లాలో వివిధ కోర్టుల జడ్జిలు వెలువరించిన తీర్పులు పరిశీలిస్తే నేరస్తులలో మార్పురాక మానదన్నారు. నేర నిరోధన, నేర పరిశోధన అనే అంశాలు విధి నిర్వహణలో అత్యంత కీలకమైనవి. ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి. నేరాలు దర్యాప్తు చేసే సందర్భాల్లో అత్యాధునికమైన నూతన టెక్నాలజీ వినియోగంతో శాస్త్రసాంకేతిక ఆధారాలతో పకడ్బందీగా నేరాల్లో దర్యాప్తు చేసి సాక్ష్యాలను కోర్టులో ప్రవేశ పెట్టినప్పుడు చట్టం నుండి తప్పించుకోకుండా నిందితులకు కఠిన శిక్షలు పడతాయన్నారు. అలాంటప్పుడు నేరస్తుల్లో నేరం చేస్తే శిక్ష పడుతుందనే భయం నేరస్తులకు ఏర్పడుతుందన్నారు.ఇలా... చాలా కేసుల్లో నిందితులకు యావజ్జీవ శిక్షలు, ఇతర శిక్షలు పడుతుండటం వల్ల నేరస్తుల్లో గుబులు ప్రారంభమయ్యింది. గడచిన ఏడాది కాలంలో అన్ని కేసుల్లో సుమారు 900 పైగా కేసుల్లో శిక్షలు పడ్డాయి. వీటిలో రెండు జీవిత కాలాల యావజ్జీవ శిక్షలు - 01, యావజ్జీవ శిక్షలు - 11...పదేళ్ల శిక్షలు-02... ఏడేళ్ళ శిక్షలు-03... ఐదేళ్ళ శిక్షలు-05... మిగితావి మూడేళ్ళు, అంతకటే తక్కువ శిక్షలు - 59... మిగితావి 900 పైగా కేసుల్లో తీర్పులు వెలువడ్డాయి. క్షణికావేశంతో నేరం చేసిన వారిలో ఈ శిక్షలు కనువిప్పు అవుతున్నాయి. సంఘటన జరిగిన తక్షణమే ఘటనా స్థలంలోని సాక్ష్యాలు, ఆధారాలు చెడిపోకుండా సేకరించి నిక్షిప్తం చేయడం, శాస్త్రీయ పద్ధతుల్లో దర్యాప్తు సాగడం, సాంకేతికత జోడీంచడం, కేసుల్లో ట్రయల్ త్వరగా పూర్తి చేయించడం, కోర్టుల్లో సాక్షులను ప్రవేశపెడుతూ తీర్పులు కూడా త్వరగా వచ్చే విధంగా తమ వంతు పోలీసులు కృషి చేస్తుండటం వెరసి తప్పు చేసిన వారికీ శిక్షలు పడుతున్నాయి.

### నేరస్తుల వెన్నులో చలిపుట్టే తీర్పుల్లో మచ్చుకు ఇవిగో....

**నేర ప్రవృత్తితో ఆధిపత్యం కోసం దారుణంగా హత్య చేస్తే చట్టం చూస్తూ ఊరుకుంటుందా...?**

గ్రామంలో ఆధిపత్యం చెలాయించడానికి నేర ప్రవృత్తిని ఎంచుకున్న ఒక కుటుంబం ఏకంగా రెండు జీవిత కాలాల శిక్షలు అనుభవిస్తోంది. అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన దెయ్యం శివారెడ్డి హత్య కేసులో 7 మందికి రెండు జీవిత కాలాల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి రూ. 30,000/- జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ ఇటీవలే సంచలన తీర్పు వెలువరించారు. శిక్ష పడిన ఏడుగురిలో ఐదుగురు స్వయానా అన్నదమ్ము లు. అందరూ రౌడీషీటర్లు. వీరిపై హత్య కేసులు, మాన భంగం కేసులు, ఫోక్సో కేసులు ఉన్నాయి.

కందుకూరు గ్రామానికి చెందిన దెయ్యం శివారెడ్డి(హతుడు) వ్యవసాయం చేసుకుంటూ గ్రామంలో శ్రీ మోక్షన్ పేరుతో ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ నడుపుకుంటూ ప్రశాంతంగా జీవనం గడిపేవాడు. వార్డు మెంబరుగా ఉంటూ మంచి పేరు సంపాదించుకున్నాడు. 15-10-2017 తేదీన కందుకూరు గ్రామంలో పీర్ల పండుగ జరిగింది. అదే గ్రామానికి చెందిన బోయ సాకే బాలకృష్ణ అతని కుటుంబ సభ్యులు పీర్ల పండుగ సందర్భంగా అలావ్ తొక్కుతున్నారు. అదే సమయంలో శివారెడ్డి నీటి సరఫరా నిమిత్తం నీళ్ల ట్యాంక్ ఆటోను తీసుకొని గ్రామంలోకి వస్తుండగా...బాలకృష్ణ అతని తమ్ముళ్లు దారి ఇవ్వకుండా అడ్డుకొని శివారెడ్డి తో గొడవ పెట్టుకున్నారు. ఆ గొడవలో శివారెడ్డికి అతని తమ్ముడు నరసింహారెడ్డికి, బాలకృష్ణకు గాయాలయ్యాయి. ఈ ఘటనపై ఉభయులు కేసులు పెట్టుకుని తదనంతరం ఇరువర్గాలు రాజీ పడి లోక్ అదాలత్ ద్వారా కేసులు కొట్టి వేయించుకున్నారు. అయితే బాలకృష్ణ గ్రామంలో పీర్ల పండుగ రోజున జరిగిన ఘటనను మనసులో పెట్టుకొని శివారెడ్డిపై కక్ష పెంచుకొన్నాడు. అదును కోసం ఎదురు చూసి 30-03-2018 తేదీ పొలం వెళ్లి ఇంటికి తన కొడుకు భానుప్రకాష్ రెడ్డితో పాటు టూవీలర్ లో తిరిగొస్తున్న శివారెడ్డిని కాపు కాచి అతి దారుణంగా చంపారు. ఈ హత్య ఘటనలో 12 మందిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. పోలీసులు దర్యాప్తులో భౌతిక సాక్ష్యంతో పాటు సాంకేతిక పరిజ్ఞానం జోడించి న్యాయస్థానంలో అనుభవజ్ఞులైన ప్రాసిక్యూషన్ అధికారులచే గట్టి వాదనలు వినిపించడంతో నేరం రుజువయ్యి ఏడుగురికి రెండు జీవితకాలల కారాగార శిక్ష పడింది.

**అడ్డు తొలగించుకునేందు హత్య చేస్తే పోలీసులు ఊరుకుంటారా. ?**

ఉన్నత చదువులు చదివాడు. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించే వృత్తిని ఎంచుకున్నాడు. గౌరవ ప్రదమైన వృత్తికి కళంకం వచ్చేలా పరాయి స్త్రీతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. తన కాపురానికి అడ్డొస్తుందని భావించి తొలగించుకోవాలని ఏకంగా తిరిగిరాని లోకాలకే పంపాడు. అంతటితో అయిపోయింది తనను ఎవరూ ఏమి చేయరనుకున్న అతనిని పోలీసులు శాస్త్రీయ పద్ధతుల్లో దర్యాప్తు సాగించి, సాంకేతికత జోడించి జీవితఖైదు పడేలా కృషి చేశారు.

## ఆర్‌అండ్‌బి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఆర్‌అండ్‌బి ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను శుక్రవారం ఆ శాఖ జిల్లా కార్యాలయంలో జిల్లా పర్యవేక్షణ ఇంజనీరు వి.రాజగోపాల్, పద్మనాభరెడ్డి, డిఈ బాలకాటమయ్య, ఇంజనీరు శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రహదారులు భవనముల సంఘం ఉద్యోగస్తుల అందరూ కలసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



# నిరుద్యోగుల చెంతకే కంపెనీలు

**-ధర్మవరంలో 9న మెగాజాబ్మేళ**

**-పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి సత్యకుమార్యాదవ్**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ య వతీ యువకులకు ఉద్యోగం కల్పించే యోజనతో నిర్వహిస్తున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంస్కృతి సేవాసంస్థ సౌజన్యంతో స్వామివివేకానంద జయంతి సందర్భంగా ఈనెల 9న ధర్మవరం పట్టణంలోని సీఎన్బీ కల్యాణమండపంలో నిర్వహిస్తున్న జాబ్మేళాకు సంబంధించి శుక్రవారం విజయవాడలో ఆయన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సం ధర్భంగా మంత్రి మాట్లాడుతూ... వివిధ కోర్సులు పూర్తి చేసుకున్న యువతీ యువకులు ఉద్యోగాల కోసం వివిధ కంపెనీల చుట్టు తిరుగుతున్నారని, కావున దేశంలోనే అతిపెద్దదైన దాదాపు 90 కంపెనీలను నిరుద్యోగుల చెంతకే తీసుకువచ్చి మెగాజాబ్ మేళాను నిర్వహిస్తున్నామన్నారు. కావున నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ జాబ్మేళాలో 90 కంపెనీలో పాల్గొటాయన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు పదవతరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లమా, ఏదైనా బీపార్మసీ, ఎం పార్మసీ, నర్సింగఖ్, ఏదైనా డిగ్రీ, పీజీ చదివ వారు 18 సంవత్సరా నుండి 35 సంవత్సరాల వయస్సు కల్గిఉం డాలన్నారు. ఈ మెగా జాబ్మేళాలో ఎంపికైన వారికినెలకు రూ.10 వేల నుంచి రూ.50వేల వరకుజీతం ఉంటుందన్నారు. ఇంట ర్వ్యూలకు హాజరయ్యే యువతీయువకులుసద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ జాబ్మేళాలో 90 కంపెనీలో పాల్గొటాయన్నారు. నిరుద్యోగ యువతీయువకులు పదవతరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లమా, ఏదైనా బీపార్మసీ, ఎం పార్మసీ, నర్సింగట్, ఏదైనా డిగ్రీ, పీజీ చదివ వారు 18 సంవత్సరా నుండి 35 సంవత్సరాల వయస్సు కల్గిఉండాలన్నారు. ఈ మెగా జాబ్మేళాలో ఎంపికైన వారికినెలకు రూ.10వేల నుంచి రూ.50వేల వరకుజీతం ఉంటుందన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీయువకులు కచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్, ఆధార్కార్డు, రెండు పోటోలతోరావాలని మంత్రి కోరారు మరిన్ని వివరాలకు 918228846 5,94904 42576, 9390176421 నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు .



# ధైర్యంగా ఉండండి మీకు అండగా ఉంటాం



**-ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ**

**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండల కేంద్రానికి చెందిన టీడీపీ కుటుంబసభ్యుడు ఈడిగ వెంకటేష్ గౌడ్ గత రెండురోజులక్రితం గుండెపోటుకు గురై మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మ్మ శుక్రవారం స్థానిక నాయకులతో వారి నివాసానికి వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. ధైర్యంగా ఉండండి మీ కుటుంబానికి అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, మాజీ ఎంపీపీ పరందామయా యాదవ్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కందికుంట సన్మాన సభను విజయవంతం చేయండి

**- సిసి హరి దాస్**

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ఉన్న తొగట వీర క్షత్రియ, పద్మశాలి, దేవాంగం, బొత్తుల తదితర చేనేత కులస్తులందరూ ధర్మవరంలో జరుగు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సన్మాన సభ విజయవంతం చేయాలని తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షులు సీసీ హరిదాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిసి ఈశ్వరయ్య సిసి హరిదాస్ మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి సన్మాన కార్యక్రమం కరపత్రాలను ఇంటిం



టికి సంఘం ఆధ్వర్యంలో అందజేయడం జరిగిందని అయితే మన కుల బాంధవుడు అయినా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ గౌరవ సన్మాన సభను ధర్మవరంలో కుల సంఘ పెద్దలు ఏర్పాటు చేశారని అందుకోసం మన ఐక్యత మన బలం నిరూపించుకోవడానికి ప్రతి ఒక్కరూ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఉదయం 8 గంటలకే లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపం వద్దకు చేరుకోవాలని అక్కడ నుండి పెద్ద ఎత్తున వాహనాలలో బయలుదేరి రాలీగా వెళ్లడం జరుగుతుందని తెలియజేశారు. చేనేతల ఐక్యత చాటుకోవాలని కోరారు. రండి తరలి రండి రండి కదలి రండి అనే నినాదంతో ప్రతి ఒక్కరికి ఆహ్వానం పలికారు.

# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎక్సైజ్ ఆఫీసర్



**చెన్నెకొత్తపల్లి:మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని ప్రొహిబిషన్ మరియు ఎక్సైంజ్ స్టేషన్ ను శుక్రవారం నాడు శ్రీ సత్య సాయి జిల్లా అధికారి గోవింద నాయక్ ఆకస్మితంగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ను తనిఖీ చేసి, ఎక్సైజ్ నేరాలు, మద్యం షాపులు, సదరు మద్యం షాపులు లైసెన్సు ,నియమ నిబంధనల మేరకు నడపాలని ఎమ్మార్పీ కంటే అధికంగా మద్యం అమ్మకాలు జరగకూడదని తెలియజేశారు. అనంతరం స్టేషన్ సంబంధించిన రికార్డులను పరిశీలించి తగు సూచనలు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ వి. శివప్రసాద్ కు మరియు సిబ్బందికు తెలియజేశారు. అదేవిధంగా కర్ణాటక మద్యం గానీ, లైసెన్సు లేకుండా కల్లు రవాణా కానీ, అమ్మకాలు గానీ చేయకూడదని అలాంటి చర్యలు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ ఆకస్మి తనిఖీలలో జిల్లా స్క్వాడ్ సి ఏ వి. హరికృష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి పూలే జయంతి వేడుకలు



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో సావిత్రిపూలే జయంతి వేడుకలను శుక్రవారంఘనంగా జరుపుకున్నారు. ఈ సం దర్భంగా కళాశాల కరస్పాండెంట్ భాస్కర్రెడ్డి మాట్లాడుతూ...మహారాష్ట్రలో తన భర్త జ్యోతిభా పూలేతో కలిసిదేశంలో మహిళల హక్కులను మెరుగుపరచడంలో ఆమె కీలక పాత్ర పోషించారన్నారు. కులం. లింంగంఆధారంగా ప్రజల పట్ల వివక్ష, అన్యాయమైన ప్రవర్తనను రద్దు చేయడానికి కృషిచేశారన్నారు.మహిళల అభ్యున్నతికి వారు ఎంతో కృషిచేశారని, వారి విదానాల వల్ల నేడు మహిళలకు విద్యార్థినిలకు ప్రత్యేక కళాశాలలు కూడా ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బాలంలక్ష్మీనారాయణరెడ్డి, ప్రిన్సిపల్ హర్షవర్ధన్, కళావాల ఇన్చార్జ్ రమేశ్, అధ్యాపకులుఏ శ్రీనివాసులు, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి కృషి చేసిన సావిత్రి బాయి పూలే

**-ప్రిన్సిపల్ రామకృష్ణ**



**రామగిరి,మేజర్ న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే పేరూరు గురుకుల పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి గురుకుల పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ రామకృష్ణ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.ప్రిన్సిపల్ రామకృష్ణ మాట్లాడుతూ విద్య అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన సావిత్రిబాయి పూలే అని ఆయన తెలియజేశారు పాల్గొన్నారు

# గర్భిణీలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి

**- మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు చిన్న తంబి చిన్నప్ప**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గర్భిణీలు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తప్పక పాటించాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు చిన్న తంబి చిన్నప్ప, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తపేటలో గల అర్బన్ హెల్త్ సెంటర్లో గర్భిణీ స్త్రీలకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కుటుంబంలోని సభ్యులందరూ కూడా గర్భిణీ స్త్రీలు ఉన్నప్పుడు వారికి సహాయ సహకారాలను అందిస్తూ నెలవారి ఆరోగ్య పరీక్షలను, టీకాలను తప్పక వేయించారని తెలిపారు. అంతేకాకుండా గర్భిణీ స్త్రీలు ప్రసవాలను ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేయించుకోవాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, ఎటువంటి టెన్షన్లు పడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతగా మానవతా సంస్థ డైరెక్టర్ రామకృష్ణ మనవడు తన్వీక్ నందన్ పుట్టినరోజు సందర్భంగా విరారం ఇవ్వడం పట్ల వారు కృతజ్ఞతలను తెలియజేశారు. మా సంస్థ ఇప్పటి వరకే ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టిందని, ముందు మరిన్ని కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వేణుగోపాల్, కార్యదర్శి మంజునాథ్, కోశాధికారి చంద్రశేఖర్, సభ్యులు రామకృష్ణ, గట్టు వెంకటేష్, శివానంద తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పంచాయతీకి ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు

**- మంత్రి సవితమ్మ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలలో ఒక్కొక్క పంచాయతీకి ఒక ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయుచున్నట్లు ముఖ్య నాయకులు మేజర్ న్యూస్కు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో 80 పంచాయతీలు ఉండగా ఒక్కొక్క పంచాయతీకి ఒక్కొక్క విగ్రహం చొప్పున ఒక్కొక్క సంవత్సరంలో 20 పంచాయతీలలో 20 విగ్రహాలను బీసీ సంక్షేమ శాఖ జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. సంవత్సరానికి 20 విగ్రహాలు చొప్పున ఐదు సంవత్సరాలకి 80 విగ్రహాలను 80 పంచాయతీలలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది. ఈ విగ్రహాలను ఏర్పాటు చేయడం అందుకు శ్రీకారం చుట్టడం మంచి శుభ పరిణామాన్ని తమ సంతోషాలను ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు మేజర్ న్యూస్ ద్వారా పంచుకున్నారు.



## సూర్య డైరీని ఆవిష్కరించిన టిడిపి నాయకులు



కదిరి, మేజర్ న్యూస్: నేటి దినపత్రిక సూర్య డైరీ ని తెలుగుదేశం పార్టీ నాయకులు, వాల్మీకి విద్యాసంస్థల అధినేత పవన్ కుమార్ రెడ్డి శుక్రవారం ఆయన కార్యాలయం నందు ఆవిష్కరించడం జరిగింది. అనంతరం పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సూర్య యాజమాన్యం క్యాలెండర్ తో పాటు డైరీ ని ముద్రించి పాఠకులకు అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా సూర్య పత్రిక యాజమాన్యం, ఆర్.ఎం.లక్ష్మీనారాయణ లకు నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో ఫారుక్, పాత్రికేయులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో శుక్రవారం డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ 2025 నూతన సంవత్సర, డైరీలను మండల విద్యాశాఖ అధికారులు సురేష్ బాబు,రమణ ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు గౌస్ లాజమ్ మాట్లాడుతూ మధ్యంతర భృతిని 30 శాతా నికి తగ్గకుండా పెండింగ్లో ఉన్న డిఏలు ఏపీజేఎల్ఐ పీఎఫ్ రుణాలకు సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ నాయక్, జనార్ధన్, సోదర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 194వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత మాట్లాడుతూ భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు సావిత్రీబాయి పూలే సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ హైదరాలీ, డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ నరసింహ చారి, డాక్టర్ చెన్నారెడ్డి, డాక్టర్ ఆది నారాయ ణ, డాక్టర్ చంద్ర, లలితా బాయి, నూర్జహాన్, రోజారాణి, నహీదా అధ్యాపకులు పాల్గొన్నారు.

## కదిరి కేజీబీవీలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



కదిరి టౌన్, మేజర్ న్యూస్: భారతదేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి జయంతిని పురస్కరించుకొని పట్టణ సమీపాన ఉన్న కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తాను చదువు కొని తొలి బాలికల పాఠశాలను నెల కొల్పిందన్నారు. మహిళల విద్య కోసం, స్త్రీల హక్కుల కోసం సావిత్రిబాయి పూలే పోరాడారని గుర్తు చేశారు. నేటికీ సమాజంలో ఉన్న అసమానతలను రూపుమాపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, నాయకులు రమణమ్మ, మున్ని, అమ్మాజన్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబ్ జాన్, నాయకులు అఖిల్,జిలాన్, విజయ పాల్గొన్నారు.

## కిశోర వికాసం శిక్షకుల శిక్షణ కార్యక్రమం



అగళి మేజర్ న్యూస్: బాల్యవివాహాలను నియంత్రించడమే లక్ష్యంగా ప్రభుత్వం కిషోరి వికాసం కార్యక్రమం చేపట్టినట్లు సిడిపిఓ నాగమల్లేశ్వరి తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిషోరి వికాసం మండల స్థాయి శిక్షకుల శిక్షణ కార్యక్రమం లో సిడిపిఓ నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో యాద కేంద్ర, ఎంఈఓ చంద్రశేఖర్ నాయుడు, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ గాయత్రి లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం గ్రామాల్లో అంగన్వాడీ వర్కర్లు, సూపర్వైజర్లు,పాఠశాల ఉపాధ్యాయులు బాల్యవివాహాలను ఎలా అరికట్టాలని దానిమీద శిక్షణ ఇవ్వడం జరిగింది. బాల్యవివాహాల నియంత్రణకు శిక్షణ ఇస్తున్నట్లు శిక్షణ రిసోర్స్ పర్సన్ సూపర్వైజర్ లీలావతి తెలిపారు. బాలికలకు విద్య, ఐరన్ లోపం, ఆరోగ్యం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్,యోగ, ఫిట్నెస్, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అగళి మండలాన్ని బాల్య వివాహరహిత మండలంగా మార్చడానికి సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సిడిపిఓ నాగమల్లేశ్వరి కోరారు. ఈ కార్యక్రమంలో పి. హెచ్.ఎన్ లక్ష్మీదేవి, ఐకెపి ఎపిఎం సురేష్, హెచ్ఎం రవి, ఎమ్మెస్ కే పుష్పలత, కేజీబీవీ టీచర్ శ్రీవాణి,, ఉపాధ్యాయులు విజయ్ కుమార్,షేక్షావలి, సూపర్వైజర్ లీలావతి సీనియర్ అసిస్టెంట్ గుర్రన్న, జమాదార్ చంద్రమోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా

**- కార్యకర్తలు,నాయకులను ఆదుకుంటాం - కదిరి-రాయచోటి రోడ్డు త్వరలో అవుతుంది**

**- విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**






**కదిరి, మేజర్న్యూస్ :** కదిరి నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అయిందని కొందరు నాయకులను పట్టించుకోలేదని అపోహఅని, తెదేపా నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటూ త్వరలోనే నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. శుక్రవారం పట్టణ సమీపంలోని పీవీఆర్ ఫంక్షన్ హాల్ నందు తెదేపా నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మొదటగా తెదేపా వ్యవస్థాకులు నందమూరి తారకరామారావు చిత్రపటానికి ఎమ్మెల్యే కందికుంట జ్యోతిప్రజ్వళన చేసి సమావేశాన్ని ప్రారంభించారు.
ఎమ్మెల్యే కందికుంట వెంకటప్ర సాద్ మాట్లాడుతూ కదిరి నియోజకవర్గ ప్రజలందరికీ కోసం పనిచేస్తున్నామని, ఎవరిని నిర్లక్ష్యం చేయలేదని తెలిపారు. గతంలో వైసీపీ చేసిన నిర్వాకం, భూ దందాలు, దోపిడీలు, మాఫియాల కారణంగా ఆ పార్టీని ప్రజలు గత ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. తనపై కదిరి నియోజకవర్గ ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకులకు అందుబాటు లో ఉండడంతో పాటు గ్రామ, మండలంలో పర్యటనలు ఉంటాయని, క్షేత్ర స్థాయిలో పర్యటనల సందర్భంగా ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామని, నాయకులు, కార్యకర్తలకు పార్టీ విజయం కోసం కృషి చేశారని వారిని అన్ని విధాల భరోసా కల్పించి అండగా ఉంటానని తెలిపారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో కరువు సీమకు కృష్ణా జాలలు తీసుకు రావడం జరిగిందని, అలాగే అభివృద్ధి పనులు చేపట్టిందని, ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఎక్కడికక్కడ అన్నీ పనులు ఆగిపోయాయన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారం రావడంతో మళ్లీ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలోనే కరెంటు చార్జీలు పెంచారని, సిగ్గు లేకుండా వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వం చార్జీలు పెంచిందని ధర్నాలు చేయడం సిగ్గు చేటన్నారు. కదిరి -రాయచోటి రోడ్డు పనులు రూ. 24కోట్లతో చేపట్టడం జరిగిందని, త్వరలోనే ఈ పనులు పూర్తి అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. రియల్ ఎస్టేట్ పేరుతో కొందరు నాయకులు దందాలకు పాల్పడ్డారని, గత ఎన్నికలలో పోటీ చేసిన వారు ఓడిపోవడంతో ఊరు వదిలి పారిపోయారని, నేడు ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులకు దిక్కు లేకుండా పోయారని ఎద్దేవా చేశారు. అదే విధంగా తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలిపేలా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పవన్కుమార్రెడ్డి, పర్విన్భాను, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, మనోహర్నాయుడు, కౌన్సిలర్ అల్పాముస్తఫా, కె.ఎస్. బహావుద్దీన్, రాజశేఖర్బాబు, మండలాల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు



కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని బిసి బాలికల హాస్టల్ లో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిసి ప్రచార కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సంపంగి గోవర్ధన్ మాట్లాడుతూ రెండు వందల సంవత్సరాల క్రితం విద్య విప్లవ క్రాంతి సావిత్రి బాయి పూలే వేసిన విద్య పునాదులే నేటి స్త్రీ స్వేచ్ఛకి ప్రధాన కారణమని,కుల మతాల పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన నిమ్నజాతి ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అర్ధాంగి సావిత్రిబాయి పూలే. మహిళల సాధికారతకు నిలువెత్తు రూపం భారతదేశంలో మహిళా విద్యకు పెద్దపీట వేస్తూ అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు చదువుకునేందుకు ఆమె పాఠశాలలు ప్రారంభించి తన భర్తతో కలిసి సత్యశోధక సమాజాన్ని స్థాపించి బాల్య వివాహాలు మూఢన మ్మకాలను నిర్మూలన రూపుమాపటం,వితంతు పునర్వివాహం కోసం శ్రమించాడు. సావిత్రిబాయి పూలే. వారి జయంతి సందర్భంగా ఆ మహనీయురాలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంస్థ జిల్లా చైర్మన్, ఎస్సి, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టరేట్ అవార్డు గ్రహీత చెరు కూరి గంగులయ్య, బాలికల బిసి హాస్టల్ వార్డన్ లీలావతి, బిసి ప్రచార కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటకొండ క్రిష్టప్ప, బిసి ప్రచార కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహ సభ్యులు బత్తల శ్రీనివాసులు, బిసి ప్రచార కమిటీ రాష్ట్ర కార్యదర్శులు శ్రావణ్ కుమార్, జయ కుమార్, బిసి ప్రచార కమిటీ జిల్లా అధ్య క్షులు బత్తల యుగంధర్, బిసి ప్రచార కమిటీ కదిరి నియోజకవర్గ అధ్యక్షులు ఇడగొట్టు వెంకటేష్,బిసి ప్రచార కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు షహవర్,చంద్ర పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు

**- క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్**



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: స్థానిక వడ్డిపేట కాలనీ వాసులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య పరిష్కారానికి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు శుక్రవారం దివాకర్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి మంచినీటి వ్యవస్థ ఏర్పాటుకు తల పరిశీలన చేసి నట్లు తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ తెలిపారు. స్థానిక వడ్డీ పేట బడుగు బలహీనవర్గాల చెందిన వందలాది కుటుంబాలు నివసిస్తున్నాయి. ఆ కాలనీ వాసులకు చాలినంత మేర సక్రమంగా తాగునీరు సరఫరా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గత్యంతరం లేని స్థితిలో దూరప్రాంతాలకు వెళ్లి తాగు నీరు తెచ్చుకుంటున్నారు. కొందరు సొమ్ము చెల్లించి తాగునీరు కొనుగోలు చేస్తున్నారన్నారు, వారు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని వాటిపై సమగ్ర నివేదిక అందించాలని ధర్మవరం నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశించడంతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం జరిగిందన్నారు. ఈ కాలనీలో మంచినీటి పథకం ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని గుర్తించి పరిటాల శ్రీరామ్ కు నివేదిక అందిస్తామన్నారు. నీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వ తో చర్చించి కాలనీ వాసుల సమస్య తీర్చడానికి చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య శేఖర రాజు, ఆనంద్, నారాయణస్వామి, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలనలో ఉద్యోగుల పాత్ర కీలకం...

## - ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాలనలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమైనదని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. ఆల్ మైనారిటీఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సరపు క్యాలెండర్లను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మరియు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వేర్వేరుగా ఆల్ మేవా జిల్లా మరియు డివిజన్ శాఖల కార్యవర్గ సభ్యుల సమక్షంలో కాలమానిని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎంపి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఉద్యోగులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందించాలని పథకాల అమలు సమర్థవంతంగా జరిగే క్రమంలో ఉద్యోగుల కృషి ఎంతో అవసరం అన్నారు. నిరుపేద ప్రజలకు



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న నేపథ్యంలో ఆయా శాఖల ద్వారా ఉద్యోగులు కష్టపడి పనిచేసే తత్వం అలవర్చుకొని నిర్దేశించిన కాలంలో లక్ష్య సాధన తో జిల్లా అభివృద్ధికి తమ వంతుగా తోడ్పాటు అందించాలని ఎంపీ సూచించారు. విధి నిర్వహణలో ఉద్యోగులు పోటీ తత్వం కలిగి చిత్తశుద్ధితో పనులు పూర్తి చేయుటకు కృషి చేయాలన్నారు. మైనారిటీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లాలో బలోపేతం చేయాలని ముస్లిం మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుటలో తన వంతు సహకారాలు అందిస్తానని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మైనార్టీల అభ్యున్నతి కొరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న మైనార్టీ పథకాలపై అవగాహన పెంపొందించుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచించారు. కొత్త ఏడాది లో ఉద్యోగుల కుటుంబాలు సంతోషంగా సాగాలని ఎంపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆల్ మేవా నాయకులు షేక్ షా వలి , ఫక్రుద్దీన్, ఫారుక్, హిదాతుల్లా, జిలాన్, సర్దార్, జాకీర్, మసీఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యం..

## - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ - పెరవలి గ్రామంలో రెవెన్యూ సదస్సు

**శింగనమల,మేజర్ న్యూస్ :** భూ సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతోందని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. శుక్రవారం సింగనమల మండలం పెరవలి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతోందన్నారు. 6.12.2024 నుండి 08.01.2025 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలలో భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. గ్రామస్థాయిలో భూ సమస్యలు ఏమున్నాయో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అవకాశం ఉన్న సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, సమస్యలు రస్తా, సరిహద్దులు, వంటి



వాటిపై రెవెన్యూ సదస్సులలో గ్రీవెన్స్ వస్తున్నాయని, కుటుంబ పరిధిలో భూ సమస్యల పరిష్కారానికి వారు కూడా సహకారం అందించాలన్నారు. ఈ సదస్సులను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ సదస్సులలో నిబంధనల మేరకు ప్రతి లబ్ధిదారునికి లబ్ధి చేకూర్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ కేశవ నాయుడు, నియోజకవర్గంలో ప్రత్యేక అధికారి మల్లికార్జునుడు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ జహీర్ అస్లాం, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఆయా శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 28 లోపు పెన్షనర్లు
# డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ పదవి విరమణ ఉద్యోగులు, ఫ్యామిలీ పెన్షనర్స్ ప్రతీ సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా జనవరి 1వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ లోపు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ జీవన్ ప్రమాణ్ పోర్టల్ ద్వారా సంబంధిత సబ్ ట్రెజరీ అధికారులకు తప్పకుండ సమర్పించాలనీ జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బి పెద్దన్న గౌడ్, శీలా జయరామప్పలు తెలియజేశారు. జిల్లా పెన్షనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్జీవో కార్యాలయంలో పెన్షనర్ల డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించేందుకు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లా లోని సర్వీస్ పెన్షనర్స్, ఫ్యామిలీ పెన్షనర్స్ అందరూ తప్పకుండ ఈ



సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని , లైఫ్ సర్టిఫికెట్ సబ్మిట్ చేసేందుకు ఆధార్ నెంబర్, సెల్ ఫోన్ (ఓ టి పి కొరకు),పి పి ఓ నెంబర్ (పెన్షన్ బుక్),పెన్షన్ జమ అవుతున్న బ్యాంక్ అకౌంట్ నెంబర్ పై నాలుగు వివరాలు తీసుకొని స్థానిక పెన్షనర్స్ భవన్ గానీ, సంబంధిత ట్రెజరీ కార్యాలయం గానీ, మీ సేవా కేంద్రంలో గానీ మరియు ఇంటర్నెట్ సెంటర్ లో గానీ తమ వివరాలు ఇచ్చి లైఫ్ సర్టిఫికెట్ నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో కోశాధికారి రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభాకర్, సంయుక్త కార్యదర్శి మధుసూదన్, ఈసీ మెంబెర్ అనంతయ్య, కంప్యూటర్ అసిస్టెంట్ అజయ్ పాల్గొన్నారు.

### ఆర్ఎంపి వైద్యుడి నిర్లక్ష్యంతో మృతి చెందిన
# వివాహిత కుటుంబాన్ని ఆదుకోవాలి
## - ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మార్చురీ వద్ద బంధువుల ఆందోళన



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మార్చురీ వద్ద శుక్రవారం ఉదయం ఆర్ఎంపీ వైద్యుడి నిర్లక్ష్యంతో మృతి చెందిన వివాహిత జ్యోతిబాయ్ కుటుంబాన్ని ఆదుకోవాలని వారి కుటుంబ సభ్యులు నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్ఎంపీల వైద్యాన్ని పూర్తిగా నిషేధించాలని వారు డిమాండ్ చేశారు. కనీసం వైద్యంపై అవగాహన లేకుండా ఎలాంటి చర్యలు తీసుకోకుండా వైద్యం అందించి పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలంటూ డిమాండ్ చేశారు. వివాహితకు ఇంటర్మీడియట్ చదివే విద్యార్థిని ఉందని ఆమెకు దిక్కు ఎవరు అంటూ వారు ప్రశ్నించారు. జిల్లాలో ఆర్.ఎం.పి వైద్యం వికటించి మృతి చెందుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో కఠినంగా వ్యవహరించాల్సిన అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. న్యాయం జరిగేంత వరకు తాము తమ పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ సందర్భంగా సిఐ వెంకటరమణ మాట్లాడుతూ జరిగిన అంశానికి సంబంధించి సమగ్ర విచారణ చేశామని తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన సూపరింటెండెంట్, అడ్మినిస్ట్రేటర్

## ప్రజల పత్రిక సూర్య పత్రిక అంటూ కితాబు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సూర్య దినపత్రిక క్యాలెండర్లను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి లు ఆవిష్కరించారు. శుక్రవారం ఉదయం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల పత్రిక సూర్య పత్రిక అని కితాబు అందించారు. ప్రజా సమస్యలపై నిత్యం ప్రజల కోసం పెద్ద ఎత్తున కృషి చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మజ, గ్రేడ్ 1 నర్సింగ్ సూపరింటెండెంట్ నాగమణి, గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్ రజినీ, నాగమణి పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పనులను వేగవంతం చేయాలి..

## - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



శింగనమల,మేజర్ న్యూస్ :ఎన్.హెచ్ 544డి జాతీయ రహదారి పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం శింగనమల మండలం శివపురం, సీ.బండమీదపల్లి, శింగనమల క్రాస్ వద్ద, ముచ్చుకోట అటవీ భాగము , చక్రాయపేట వద్ద నిర్మించనున్న ఫ్లైఓవర్ వద్ద ఎన్.హెచ్ 544డి జాతీయ రహదారి పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్.హెచ్ 544డి పనులను ఎలాంటి ఆలస్యం కాకుండా సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ కేశవ నాయుడు, జాతీయ రహదారి అథారిటీ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ , ఇతర క్షేత్రస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# చేనేతల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం



**ధర్మవరం మేజర్ న్యూస్:** చేనేతల సమస్యలను పరిష్కరించడమే చేనేత కార్మికసంఘం లక్ష్యమనిసీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్, నియోజకవర్గ కార్యదర్శి మునుగు మధులు పేర్కొన్నారు. ఈ మేరకు పట్టణంలోని కదిరిగేటు వద్దగల చేనేత విగ్రహంఎదుట చేనేత కార్మికుల మద్య 2025 సంవత్సరానికి సం బంధించిన నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి చేనేత కార్మికునికి చైతన్యాన్ని కల్గించేందుకే తోడ్పాడుతుం దన్నారు. ధర్మవరం పట్టుచీరలంటే దేశంలోనే ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారుతున్నచేనేతల సమస్యలను పరిష్కరించడంలో విఫలమ వుతున్నాయన్నారు. పవర్లూమ్స్ మగ్గాలు రావడంతో చేనేత కార్మికుల జీవనోపాదిని కోల్పోయి చేసిన అప్పులు తీర్చలేక చివరికిఆత్మహత్యలకుపాల్పడుతున్నారన్నారు.ఇంత జరుగుతున్న కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు మొద్దునిద్రలో ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఆరునెలలు గడిచిన చేనేత జౌళిశాఖ మంత్రి సవిత, రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ లు ఇంతవరకు చేనేతల సమస్యలపై వారి అభివృద్ధిపై చర్చించినపాపాన పోలేదన్నారు. ఈకార్యక్రమంలో చేతివృత్తి దారుల సమఃక్య ఉపాధ్యక్షులు జింకాచలపతి, చేనేత కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటనారాయణ, జిల్లా అధ్యక్షుడు పోలా లక్ష్మీనారాయణ, జిల్లా గౌరవాధ్యక్షులు వెంకటస్వామి, నాయకులు మహదేవ్. క్రమతంకాటమయ్య, రవికుమార్, రమణ, చెన్నంపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల ఫారంతో ఇబ్బందులు పడుతున్నాం...

- ఆర్డిటి కాలనీవాసులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాల సమీపంలో ఉన్నఆర్డిటి కాలనీలో ఈగల సమస్య ఎక్కువ ఉందని, కోళ్ల వాసన భరించలేకున్నామని కాలనీవాసులు తెలిపారు. అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ ఆర్డిటి కాలనీ సమీపంలో కోళ్ల ఫారం ఉందని కోళ్ల ఫారం వల్ల ఈగలు అధికంగా ఇళ్లల్లోకి వస్తున్నాయని టీ తాగాలన్న, భోజనం చేయాలన్నా ఈగలు వచ్చి వాళ్ళు పోతున్నాయని, ఈగలు నుంచి రోగాల బారినపడతామని, అలాగే కోళ్ల వాసన భరించలేకున్నామని, కావున దీనికి సంబంధించిన అధికారులు కోళ్ల ఫారం తొలగించేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు తెలిపారు. పంచాయతీ సెక్రెటరీ శివరంజనిని వివరణ అడగగా ఈగలు పోవడానికి కాలనీలో స్ప్రే చేయించామని, కోళ్ల ఫారం నడపడానికి పర్మిషన్ ఉందని నిర్వాహకులు చెప్తున్నారని, వారకి పర్మిషన్ లేక పోతే కోళ్ల ఫారం మీద చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

## పెద్దమ్మ దేవత ఆలయంలో మండల పూజ



**బెల్దోణ రామనాథ శాస్త్రుల వారి ఆధ్వర్యంలో పూజలు**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాలువపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించబడిన శ్రీ పెద్దమ్మ దేవాలయంలో బెల్దోన్ రామనాథ శాస్త్రులువారి ఆధ్వర్యంలో శుక్రవారం మండల పూజ కార్యక్రమం వైభవం గా నిర్వహించారు. కాలువపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ పెద్దమ్మ దేవి ప్రతిష్ట నవంబర్ (2024) 18, 19, 20వ తేదీలలో కార్యక్రమం నిర్వహించారు. పెద్దమ్మ దేవత ప్రతిష్ట అనంతరం మండల పూజ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచి బెల్దోణ రామనాథ శాస్త్రి ఆధ్వర్యంలో దేవాలయం ముందర హెూమములు, పూజలు భక్తుల నడుమ, వైభవంగా పూజా కార్యక్రమం నిర్వహించారు అనంతరం పెద్దమ్మ దేవతను పూలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు, వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది.

## యువత ప్రభుత్వ సేవకు ముందుకు రావాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి
- పదవీ విరమణ పొందిన వారికి ఘన సన్మానం..

శాలువా, ఒక మొక్క, మెమొంటో అందజేసిన జిల్లా కలెక్టర్



**అనంతపురము మేజర్ న్యూస్:** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం సాయంత్రం పదవీ విరమణ ఉద్యోగుల ఆత్మీయ అభినందన సన్మాన సభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు పదవీ విరమణ చేస్తున్న అధికారులు, సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతిభ కలిగిన యువత ప్రభుత్వ ఉద్యోగానికన్నా ప్రైవేట్ జాబ్ వైపు ఎక్కువగా మొగ్గుచూపుతారని, యువత ఆలోచన విధానాన్ని మార్చుకోవాలన్నారు. ప్రభుత్వ సేవకు ముందుకు వచ్చేలా పిల్లల్ని కూడా ప్రేరేపించాలని, పదవీ విరమణ పొందిన తర్వాత ఉద్యోగులంతా వారి పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగం గురించి మంచిగా చెప్పాలని, ప్రభుత్వ సేవకు ముందుకు వచ్చేలా ప్రోత్సహించాలని, పదవీ విరమణ పొందిన తర్వాత ఉద్యోగులంతా తమ కుటుంబంతో సంతోషంగా ఉండాలన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులందరికీ ఆరోగ్యం బాగుండాలని, వారంతా వారి అలవాట్లు, కుటుంబ సభ్యుల పట్ల నిర్వర్తించాల్సిన కర్తవ్యాలను నెరవేర్చుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికి మంచి ఆరోగ్యం భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన మొత్తం 13 మంది పదవీ విరమణ పొందగా, జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన వారందరికీ శాలువా, ఒక మొక్క, మెమొంటో అందజేశారు. అందించిన మొక్కను జాగ్రత్తగా నాటాలని, సంరక్షించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇది నేను పదవీ విరమణ పొందిన రోజున నాటిన మొక్క, దీనిని నేను సంరక్షిస్తాను అని ప్రతిజ్ఞ చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వారందరితో గ్రూప్ ఫోటో దిగారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ మలోల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, శాఖల అధికారులు, పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## సీఐ రాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

-స్కూల్ కరస్పాండెంట్ లోక్‌నాథ్



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం కేంద్రంలోని శ్రీ సంగమేశ్వర స్కూల్ కరస్పాండెంట్ లోకనాథ్ శుక్రవారం కూడేరు సిఐ రాజును మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లోక్నాథ్ మాట్లాడుతూ గతంలో ఎస్ఐ గా పనిచేస్తూ, సీఐగా పదోన్నతిపై కూడేరు మండలానికి రావడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.

## రేపు హైందవ శంఖారావం
# చలో విజయవాడను విజయవంతం చేద్దాం



**ధర్మవరం మేజర్ న్యూస్:** విశ్వహిందూపరిషత్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈనెల 5న నిర్వహించే హైందవ శంఖారావం చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి పులిచెర్ల వేణుగో పాల్, ఉపాధ్యక్షులుపోలిశెట్టి వెంగమునిలు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక చెన్నకేశవస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు... చలో విజయవాడ కార్యక్రమానికి లక్షలాది మంది తరలిరావాలన్నారు. సనాతన ధర్మానికి మూలమైన దేవాలయాలను రక్షించుకోవడం కోసం ప్రభుత్వాల చేతిలో ఉన్న దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నడుస్తు న్నాయ న్నారు.దేవాలయ భూములను రక్షించాలని ఆలయయాలపై దాడులను, హిందూవుల పైన దాడులు నిరసిస్తూ హిందూవులం దరూ సంఘితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూపరిషత్ సత్సంగ ప్రముఖ్ వేదవ్యాసు, దేవరకొండ రామానుజులు పాల్గొన్నారు.

## ఎంపీను కలిసిన బ్రాహ్మణ సంఘం నాయకులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని బ్రాహ్మణ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా హిందూపురం పార్ల మెంట్ సభ్యుల బీకే పార్థసారథిని కలిసి అభినందనలు తెలియ జేశారు. శుక్రవారం రుద్దం మండలం ఎంపీ పార్థసారథి స్వగృహంకు చేరుకొని గత కాలంలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్నప్పుడు బ్రాహ్మణ కళ్యాణ మండపం కోసం స్థలాన్ని కేటాయించాలని నిర్మాణం కోసం ఎంపీ నిధుల నుండి తమకు కళ్యాణ మండపం ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. సోమందేపల్లి మండలం బ్రాహ్మణ సంఘం నేతలు ఎంపీకు పూలమాలలు దుశ్శాలువతో సన్మానించి ఆశీర్వచనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భానుకీర్తి, మోహన్, గిరి, నరహరి, తదితర బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కావలి ఈశ్వర్ ను ఘనంగా సన్మానించిన పూలకుర్తి గ్రామస్తులు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి ( ఎన్ హెచ్ఆర్‌పిఎఫ్) ఇటీవలే రాయలసీమ జోనల్ కార్యదర్శిగా నియమితులైన కావలి ఈశ్వర్ కు సొంత గ్రామస్తులు ( పూలకుర్తి) ఘనంగా సన్మానించారు. గ్రామస్తులు కావలి ఈశ్వర్ ను పూల మాలలతో, శాలువాతో సత్కరించారు . అనంతరం ఈశ్వర్ మాట్లాడుతూ తనకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులకు అందుబాటులో ఉంటానని తమకు సమస్యలు ఏదైనా దృష్టికి తెస్తే తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పులకుర్తి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తిదాయకం సావిత్రిబాయి పూలే పోరాట తత్వం.. ఎస్ఎఫ్ఐ, ఐద్వా



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఎస్ ఎఫ్ ఐ, ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ బాల కుమారి, ప్రముఖ రచయిత శశికళ, ఎస్సార్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భవాని, ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. అనగారిన వర్గాల కోసం, పీడిత మహిళల కోసం ఎన్నో అలుపెరుగని పోరాటాలు చేసిన సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు నడుం బిగిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్ధూ, నగర అధ్యక్షులు భీమేష్, ఐద్వా జిల్లా నాయకురాలు చంద్రిక, అశ్విని నాయకులు సాయి, వీరు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి గర్భం పదిలంగా ఉంటేనే.. బిడ్డ స్వేచ్ఛగా ఉంటాడు

-తల్లి ఆరోగ్యం తోనే... బిడ్డకు బలం
-శాశ్వతంగా అన్నదానం నిర్వహిస్తాం
-ఏ ఒక్క గర్భవతి ఇబ్బందులు పడకూడదు



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** నా తల్లి ఆశీస్సులతో గర్భిణీ లకు సంవత్సరం నుండి అన్నదానం చేసి ఎంతో మంది ఆకలి తీర్చండం నా పూర్వ జన్మ పుణ్యం లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమ నందన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేపాక్షి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి శుక్రవారం రోజు జరిగే పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా శుక్రవారంకు (03-01-2025) దాదాపు 3600మంది మహిళలకు సంవత్సరం పాటు ఉచితంగా పౌష్టికాహారం అందజేసే కార్యక్రమం ఘనంగా జరిగిందన్నారు. అనంతరం ఎంపీపీ వెంకటరత్నమ్మ, తహశీల్దార్ సౌజన్య లక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు లలితమ్మ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథులతో గర్భిణీ స్త్రీలకు పసుపు, కుంకుమ, చీర కిట్లు చేయడానికి 100 ప్లేట్లు అన్నదానం నిర్వహించారు. ఆశ వర్కర్లు కూడా చీరకిట్లు అందజేశారు. ప్రతి వారం ఇలాగే యథావిధిగా అన్నదానం నిర్వహించడం జరుగుతుందని చైర్మన్ తెలియజేశారు. అనంతరం మండల కన్వీనర్ జయప్ప చైర్మన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు ఇతరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో బీఎస్పీ ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే 194వ జయంతి ఉత్సవాలను ఆబాద్ పేటలోని బిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమానికి బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే మొట్టమొదట వయోజన విద్యా కేంద్రాలను స్థాపించి భారత దేశంలో శూద్ర కులాలకు చదువును అందించిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే, పూలే దంపతులు సత్యశోధక్ సమాజ్ ను ప్రారంభించి బాల్యవివాహాలకు, మూఢనమ్మకాలకు, సతి సహగమనానికి వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహాల కొరకు మనువాద వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నడిపిన మన దేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు సుబ్బరాయప్ప, శ్రీనివాసులు, హరికుమార్, దాసరి ఈశ్వరయ్య, మౌలాలి, కొట్నూరు గంగప్ప, మారుతి, చౌడప్ప, అంజినప్ప, నరసింహప్ప, హుస్సేన్, రవికుమార్, పల్లా నరసింహహులు, చాంద్ భాషా, ఆది, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్పీ



**పుట్టపర్తి క్రైం, మేజర్ న్యూస్ :** 2025 నూతన సంవత్సరం సందర్భంగా అనంతపురంలోని గౌరవ జిల్లా జడ్జ్ జి .శ్రీనివాస్‌ను శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి రత్న ఐపీఎస్ అనంతపురంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేటను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు



## మహిళా కానిస్టేబుల్ అభ్యర్థులకు ఈవెంట్స్ నిర్వహణ

-జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో పారదర్శకంగా 4 వ రోజున కొనసాగిన ఈవెంట్స్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని నీలం సంజీవరెడ్డి మైదానంలో శుక్రవారం మహిళా కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ స్వీయ పర్యవేక్షణలో పారదర్శకంగా పరీక్షలు కొనసాగాయి. సిసికెమేరాల పర్యవేక్షణలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పకడ్బంధీగా ఈ పరీక్షలు జరిగాయి. ప్రత్యేకంగా మహిళా పోలీసు అధికారులు, సిబ్బందిని అధికంగా కేటాయించి మహిళా అభ్యర్థులకు ఇబ్బంది కల్గకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ఈరోజు ఉదయమే మహిళా అభ్యర్థులు స్థానిక నీలం సంజీవరెడ్డి మైదానం చేరుకున్నారు. అభ్యర్థులకు మొదటగా సర్టిఫికెట్స్ పరిశీలించారు. ఆతర్వాత... బయోమెట్రిక్ తీసుకున్నారు. ఫిజికల్ మెజర్ మెంట్స్ అనంతరం ...పరీక్షలలో భాగంగా ఈవెంట్స్ నిర్వహించారు. దేహ దారుఢ్య పరీక్షల దగ్గర ఎక్కడ కూడా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఆధునిక ఆర్ ఎఫ్ ఐ డి కంప్యూటరైజ్డ్ టెక్నాలజితో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఈ ప్రక్రియ యావత్తు పారదర్శకంగా జరిగేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వినియోగించారు. జిల్లా ఎస్పీ గారు అక్కడే ఉంటూ స్వీయ పర్యవేక్షణ చేశారు. ఎదైనా సమస్యల పై అప్పీల్ చేసుకునే వారు రిక్విజేసేన్ రాసి ఇచ్చి జనవరి 17 వ తేదిన అప్పీలుకు రావాలని సూచించారు. జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు డి.వి.రమణమూర్తి, ఇలియాజ్ బాషా (ఏ.ఆర్ ), పలువురు డీఎస్పీలు, సి.ఐ లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, ఐటి కోర్ టీం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలోని బాలాజీ కళాశాలలో సావిత్రిబాయిపూలె 194 వ జయంతి ని శుక్రవారం ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలాజీ కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రి బాయి పూలె దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని ముఖ్యంగా మహిళలు విద్య అభురుద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారురాలు అని సమాజంలో కుల వ్యవస్థని వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప మహనీయురాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ కిసాన్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి, దళిత సమైక్య జిల్లా అధ్యక్షులు నారాయణ, ఎమ్ఎస్ఎఫ్, జిల్లా అధ్యక్షులు రవి కుమార్, నాయకులు అనిల్, లోకేష్ మరియు కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మేము బదిలీపై వెళ్లిన మీ సేవలు ఆపొద్దు



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శ్రీ వీరభద్ర స్వామి దుర్గా పాపనాశశ్వర ఆలయ కమిటీ చైర్మన్ రమా నందన్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తూ సామాజికపరమైన సేవలో కూడా ముందున్నాడు. ఏక్కడ లేని విధంగా ఇప్పటివరకు దాదాపు 3600 మందికి గర్భవతులైన మహిళలకు ప్రతి శు క్రవారం పౌష్టికరమైన ఆహారాన్ని అందిస్తూ గొప్పతనం అని ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానంద స్వామిని వైద్యాధికారులు అభినందించారు. ఒక అన్నగా ఆడబిడ్డల హృదయాలలో చిరస్తాయిగా నిలిచిపోయాడని మహిళా లోకం చర్చించుకోవడం గమనార్హం. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు డాక్టర్ రాజకుమార్, సుబ్రహ్మణ్యం ప్రసాద్, రమా నందన్ స్వామిని ఘనంగా సన్మానించి ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమాన్ని మేము బదిలీపై వెళ్లిన ఇలాగే కొనసాగించాలని వైద్య సిబ్బంది లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రమ నందన్ కోరారు.

## పకడ్బందీగా వాహనాల తనిఖీలు



**పుట్టపర్తి క్రైం, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి రత్న ఐపిఎస్ ఆదేశాలతో శుక్రవారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు చేపట్టిన పోలీసులు విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించారు. వాహనాల తనిఖీలు చేపట్టారు. రహదారి భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటున్నారు. అక్రమ రవాణా జరగకుండా వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

## కొండూరులో రెవిన్యూ సదస్సు



లేపాక్షి, మేజర్ న్యూస్ : కొండూరు సచివాలయంలో ఆవరణంలో రెవిన్యూ సదస్సు మండల తహశీల్దార్ సౌజన్య లక్ష్మి గ్రామ సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా మ్యుటేషన్ 03కొరకు దరఖాస్తులు క్యాస్ట్ కొరకు 02 దరఖాస్తులు ఇన్కమ్ కొరకు 02 కొరకు దరఖాస్తులు కుటుంబ ధ్రువీకరణ పత్రము 02 దరఖాస్తులు వన్ బి 01 దరఖాస్తు పట్టాదారు పాసుపుస్తకం 04దరఖాస్తులు మొత్తం మీద దరఖాస్తుల 14 అందినట్లు తహసీల్దార్ సౌజన్య లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్ధార్థ్‌తో పాటు రెవిన్యూ, అటవీ, దేవాదాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఎంపీపీ పెద్దన్నను విమర్శించే స్థాయి నీది కాదు

## - కన్వీనర్ మచ్చన్న

### మండల టిడిపి ఎస్సీ, బీసీ నాయకులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** వైయస్సార్సీపి మండల కన్వీనర్ మచ్చన్న గురువారం ప్రెస్ మీట్ లో ఎంపీపీ పెద్దన్నను విమర్శించడం జరిగింది. ఎంపీపీపెద్దన్న విమర్శించడం తగదని టిడిపి ఎస్సీ బీసీ నాయకులు స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి అనంతరం మాట్లాడుతూ మా నాయకుడు ఎంపీపీ పెద్దన్నను విమర్శించే స్థాయి నీది కాదని, నీవు నీ గ్రామంలో ప్రత్యక్ష రాజకీయాలు ఒక వార్డు మెంబర్ కూడా గెలవలేదని, గత ప్రభుత్వంలో ఖరీఫ్ సీజన్లో రైతులకు పంపిణీ చేసే వేరుశనగ విత్తనాలను అరులైన రైతుల ఎందరో ఉండగా రైతులు ఇవ్వకుండా కర్ణాటక (చెలికేరి) లో దాదాపు రెండు లారీలు వేరుశెనగలు అమ్మి రైతుల పొట్ట కొట్టావని, ఎస్ ఎఫ్ సి వాళ్ళు లోన్ ఇస్తే ఆలోన్ కూడా కట్టలేని చరిత్ర నీదని నీ గ్రామంలో నీ చరిత్ర గురించి అందరికీ తెలుసు అని మా నాయకుడు పెద్దన్న పార్టీ మార్పు గురించి మాట్లాడినావు మీ నాయకుడు విశ్వేశ్వర రెడ్డి ఎన్ని పార్టీలు మారాడు పార్టీ మారడం గురించి మాట్లాడే అర్హత మీకు గాని మీ నాయకుడు గాని లేదన్నారు, నిను వైయస్సార్సీపి కన్వీనర్ గా ఎన్నుకొన్న రోజే వైయస్సార్ పని అయిపోయిందన్నారు. ఎంపీపీ పెద్దన్న 1994 సంవత్సరంలో ఓసి స్థానంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని, రెండోసారి 2000 సంవత్సరంలో 240 ఓట్ల తో సర్పంచ్ గా గెలిచాడని మూడోసారి 20019లో




ఎంపీటీసీగా గెలుపొందారని మొత్తం మూడుసార్లు ప్రత్యక్ష రాజకీయాల్లో గెలపొందాడని, నీవు మీ గ్రామంలో కనీసం వార్డ్ మెంబర్ గా ఎన్నుకోబడలేదన్నారు. అదే మీ నాయకుడు 6 సార్లు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే కేవలం 2014 ఒకసారి మాత్రమే ఎమ్మెల్యేగా గెలిచారని అది కూడా శివరాం రెడ్డి, మధుసూదన్ రెడ్డి వారి కలియకతో సెంటిమెంట్ ద్వారా గెలుపొందాడన్నారు. టిడిపి పార్టీ ఎమ్మెల్యే కేశవ్ గాలిమర్ల ఏర్పాటు చేస్తే వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గాలిమర్లకు వెహికల్స్ పెట్టిన వారితో 50:50 పర్సంటేజ్ తీసుకోలేదన్నారు. మీ ఉనికిని చాటుకునేందుకు ఎవరో ఉసుగోలిపితే ప్రెస్ మీట్ పెట్టావు ఒక్క నిజమైన మాట్లాడావా ఎంపీపీ పెద్దన్న చెబితే నీకు మండల కన్వీనర్ వచ్చినది వాస్తవమో కాదా అన్నారు తల్లి పాలు తాగి రొమ్ము గుద్దడం గురించి ప్రస్తావించావు విశ్వేశ్వర రెడ్డి సిపిఐ కు, సిపిఎం కు, మూడోసారి కాంగ్రెస్ పార్టీకి తల్లిపాలు తాగి రొమ్ము గుద్దడం కాదా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు తిప్పేస్వామి, శ్రీరంగపురం తిప్పేస్వామి, బీసీ సెల్ కోనంపల్లి శ్రీధర్, గుండ్లపల్లి దేవప్ప ఆవులన్న నాగరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిసిహెచ్ఎస్ అధికారి డాక్టర్ పాల్ రవికుమార్‌ను కలిసిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా డిసిహెచ్ఎస్ అధికారి డాక్టర్ పాల్ రవికుమార్‌ను శుక్రవారం ఆయన చాంబర్లో కలిసి మాట్లాడటం జరిగినది. గుంతకల్లు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ పరిపాలన అధికారి ఏవో రాంప్రసాద్ రావు మహిళల పట్ల లైంగిక వేధింపులు వికృత చేష్టలు, మహిళలను వ్యంగ్యంగా మాట్లాడడం, పారిశుద్ధ్య కార్మికులను, సెక్యూరిటీ గార్డులను వేధించి భయపెట్టి బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేసిన విషయాల మీద, డాక్టర్లను ఏకవచనంతో మాట్లాడడం హాస్పిటల్లో పెట్టే బిల్లులకు కమిషన్లను డిమాండ్ చేయడం అనేక అవినీతి అక్రమాలకు పాల్పడడం తదితర విషయాల మీద 2024 డిసెంబర్ 28వ తారీఖున ప్రభుత్వం వేసిన ఎంక్వయిరీ కమిటీ డాక్టర్ దివాకర్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఏవో రాంప్రసాద్ మీద ఏం చర్యలు తీసుకున్నారని సిపిఐ ఎంఎల్న్యూ డెమోక్రసీ నాయకులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా డిసిహెచ్ఎస్ మాట్లాడుతూ నిన్నటి రోజున నివేదిక అందినదని దీనిని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ సిరికి పంపిస్తామని వారే నిర్ణయం తీసుకుంటారని తొందరలోనే ఏవో



రాంప్రసాద్ పైన పనిష్మెంట్ ఉంటాదని తెలిపినారు. మా దృష్టికి కూడా ఏవో రాంప్రసాద్ గురించి అనేక విషయాలు రావడం జరిగిందని అతనిని మందలించినామని, ప్రభుత్వం నీ మీద చర్యలు తీసుకుంటుందని ఏవో రాంప్రసాద్ కు తెలిపామన్నారు. డిసిహెచ్ఎస్ అధికారి డాక్టర్ పాల్ రవికుమార్ ను కలిసిన వారిలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్, ఐఎఫ్టియు కమిటీ సభ్యులు నాగరాజు, ఓబుల రాజు, సాంబ, దావీద్ తదితరులు కలవడం జరిగినది.



# వచ్చే వారంలో కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు

### మండల వ్యవసాయ అధికారి శుభకర్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వచ్చే వారంలో కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి శుభకర్ తెలిపారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కు రైతులు తీసుకొచ్చిన కంది నిల్వలను ఏవో శుభకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కంది పంట సాగు, పంట దిగుబడి వివరాలు రైతులను అడిగి తెలుసుకున్నారు. వచ్చే వారంలో ఏపీ మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రం అందుబాటులో ఉంటుందని రైతులకు చెప్పారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువకు తమ పంట దిగుబడులను దళారులకు అమ్ముకోవద్దని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ భరత్ రాజ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## భూ సమస్యలను రెవెన్యూ సదస్సులతో పరిష్కారం క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజులు




**కనేకల్లు, మేజర్ న్యూస్ :** మండలంలోని భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు ఎంతగానో తోడ్పడతాయని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జ్ ఆనంద్ రాజులు అన్నారు. కనేకల్ పట్టణంలోని సచివాలయం 2నందు రెవెన్యూ సదస్సు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఫణి కుమార్ క్లస్టర్ ఇంచార్జ్ ఆనందరాజులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు బృందం ప్రతి రెవెన్యూ గ్రామాలను సందర్శిస్తాను అన్నారు. తమ భూములకు సంబంధించిన అభ్యంతరాలను భూ యజమానులు అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని అని తెలిపారు. జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ గ్రామం మండల స్థాయిలో పిటీషన్లను పర్యవేక్షిస్తారు.

అధికారులు నిర్దేశించిన సమయంలో గా దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరిస్తారు అన్నారు. అన్ని పిటిషన్లను ఆర్టిజిఎస్ గ్రీవెన్సీ పోర్టల్‌లో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన విండో నందు ఆన్లైన్లో నమోదు చేస్తారు అడంగల్, 1బి రిజిస్టర్, 22 ఏ జాబితాలను అందుబాటులో ఉంచుతారు. 2019 కి ముందు భూమి రికార్డులు ఎలా ఉన్నాయి ఇప్పుడు ఎలా ఉన్నాయి పరిశీలిస్తారు. ఈ సదస్సులకు రెవిన్యూ, దేవాదాయ వక్ఫ్ శాఖల, మండల గ్రామస్థాయి అధికారులు హాజరవుతారు.

భూ కొలతల్లో తేడాలు, సర్వే నంబర్లు, మార్పులు వారసత్వం పేర్లు నమోదు, సరిహద్దు సమస్య భూ విస్తీర్ణం లో తేడాలు, రి సర్వే రికార్డుల్లో నమోదైన తప్పులు ,కబ్జాలతో ప్రజలు కోల్పోయిన, భూములు, అసైన్డ్, చుక్కల భూముల వంటి వాటిపై వినతులు తీసుకొని పరిష్కరము చూపుతారన్నారు. గత ప్రభుత్వం అహంకారంతో తమ బొమ్మలు ముద్రించుకున్న పాసు పుస్తకాలను రద్దుచేసి ప్రభుత్వ రాజముద్రతో కొత్త పాసు పుస్తకాలు ఇచ్చే ప్రక్రియకు ఇప్పటికే శ్రీకారం చుట్టారని అధికారులు తెలిపారు. ఈ సదస్సు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనంద రాజులు కలేకుర్తి లాలెప్ప రైస్ మిల్ చంద్రశేఖర్ గుప్తా తహశీల్దార్ ఫణి కుమార్, కనేకల్ విఆర్వో పవన్ కుమార్ అన్ని శాఖల అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### చదువుల తల్లి సావిత్రి బాయి పూలే

# గొప్ప మానవతావాది

### ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మహిళలు చదువులకు దూరంగా ఉండి నిరక్షరాస్యులుగా మిగిలిపోకూడదన్న గొప్ప భావనతో, మహిళలను ప్రోత్సహించి వారిని చదువుల వైపు నడిపించిన సావిత్రిబాయి పూలే గొప్ప మానవతా వాదిగా ప్రధానోపాధ్యాయులు గోపాల్, ఉపాధ్యాయులు సాకే భాస్కర్ తెలిపా రు. శుక్రవారం పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కాలనీ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, చదువుల తల్లి సావిత్రి బాయి పూలే సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా హెచ్ఎం గోపాల్, ఉపాధ్యాయులు సాకే భాస్కర్ మహిళల యొక్క గొప్పతనం, వారి అంకిత భావాన్ని తెలియజేశారు. ప్రస్తుతం మహిళలు ఉన్నత చదువుల తో అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, చదువులకు దూరంగా ఉన్న మహిళలను చైతన్య పరిచి వారు చదువుకునేలా సావిత్రిబాయి పూలే ఎంతగానో శ్రమించారని గుర్తు చేశారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని పాఠశాలలోని ఉపాధ్యాయునిలు పార్వతి, సరిత, రేణుక ను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయునులు మాట్లా డుతూ అంకితభావంతో తమ వంతు విధులు నిర్వర్తిస్తామని, విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావించి, వారికి క్రమశిక్షణతో పాటు విద్యాబుద్ధులు నేర్పుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. శ్రీనివాసులు, గోపాల్, కిష్టప్ప, రుషేంద్ర, కృష్ణ, శివ, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, నరేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ పట్టణంలో వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు 17లోని ఈ ఏడాది పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయ ప్రాంగణం అంతా పుష్పాలంకరణతో అలంకరించి 18 మెట్ల ను పొడి పూజ నిర్వహించడం భక్తులను ఎంతగానో ఆకర్షించింది. రాపా ప్రకాష్ స్వామి దేవాలయంలో పడి పూజ నిర్వహించి స్వామివారికి వివిధ అభిషేకాలు మంత్రపుష్పాలు తదితర పూజలు నిర్వహించి స్వాములకు బిక్ష అందించారు. ఈ దేవాలయంలో సుమారు నూరు మంది మాల వేసిన స్వాములు ఉదయం సాయంత్రం దేవాలయానికి వచ్చి పూజలు నిర్వహించి సాయంత్రం భజన కార్యక్రమం నిర్వహిస్తుంటారు జిల్లాలోని ఏ మండలంలో లేని విధంగా కనేకల్ మండలంలోని విశాలమైన ప్రాంగణము కలిగిన దేవాలయం స్వాములకు ఇబ్బంది లేకుండా బిక్ష చేయడానికి విశాలమైన వంటగది బిక్ష గది ఎక్కడా లేనివిధంగా మండలంలో ఉంది గురు స్వాములు తిమ్మప్ప, చిక్కన్న, నాగప్ప ఆధ్వర్యంలో పడి పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ప్రధాన అర్చకులు వినయ్ స్వామి తెలిపారు.









# నేరం చేస్తే శిక్షలు తప్పవు

## హెచ్చరించిన జిల్లా ఎస్పీ జగదీష్

## జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రత్యేక చొరవ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :

కంబదూరు మండలం కదిరి దేవరపల్లికి చెందిన రుద్రేష్ ఎం.ఎ. (ఆంగ్లం) చదివాడు. అతని భార్య పార్వతి కూడా బి.ఇడి. చదివింది. ఇద్దరూ కళ్యాణదుర్గంలో ట్యూషన్స్ చెప్పుకుంటూ వచ్చే ఆదాయంతో జీవనం చేస్తున్నారు. ఒక రోజు రుద్రేష్ ఫోనుకు రాంగ్ కాల్ వచ్చింది. ఆ ఫోన్ చేసింది విజయలక్ష్మి, ఆమెకూ వివాహమైంది. భర్త ఓ ఫైనాన్స్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఆమె కూడా టి.టి.సి. చదువుతోంది. వారికి ఒకటిన్నర సంవత్సరం గల బాలుడు ఉన్నాడు. ఆ బంధాలన్నీ మరచి, రుద్రేష్ తో రాంగ్ కాల్ ద్వారా పరిచయమై, ఒకరికొకరు మాటా మాటా కలిపి, ఆ తర్వాత వాట్సాప్ లో సందేశాలు పంపుకునేవారు. కడకు వారి పరిచయం అక్రమ సంబంధం వరకు దారితీసింది. ఇక్కడే అసలు కథ మొదలైంది. ఆ తర్వాత విజయలక్ష్మి నేను భర్తను వదిలి వస్తా, నీవు నీ భార్యను వదిలి రా.. మనమిద్దరం పెళ్లి చేసుకుందాం అంటూ డిమాండ్ చేయడం జరిగింది.

అశ్లీల ఫోటోలను, సందేశాలను అర్ధరాత్రి సమయాల్లో కూడా పంపుతుండడం వలన, వాటిని రుద్రేష్ భార్య చూడడం వలన వారి కుటుంబంలో తరచూ గొడవలు జరిగేవి. చివరకు రుద్రేష్ తో అతని భార్య విడిపోయే పరిస్థితి వచ్చింది. మరోవైపు విజయలక్ష్మి నీవు నీ భార్యని వదిలి రాకపోతే నీవు పంపిన వాట్సప్ మెసేజ్ లు, ఫోటోలు పోలీసులకు ఇచ్చి నీ పైన కేసు పెడతాను అని బెదిరించేది. అందువల్ల రుద్రేష్ మానసిక సంఘర్షణకు లోనై ఎలాగైనా విజయలక్ష్మిని తుదమట్టించాలని నిర్ణయించుకొన్నాడు. అంతలో సెప్టెంబర్ 4వ తేదీ 2018 వ సంవత్సరం విజయలక్ష్మి, రుద్రేష్ కు ఫోన్ చేసి, 5-9-2018 తేదీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నేను ఇంటి నుండి బయటకు వస్తున్నానని, రుద్రేష్ ను కూడా అనంతపురం కు రమ్మని చెప్పింది. రుద్రేష్ కూడా ఇదే అదనుగా భావించి ఆమె చెప్పినట్టుగా ఐదో తేదీ ఉదయం 10 గంటలకు అనంతపురం చేరుకొని, ఆ తర్వాత ఇద్దరూ కలిసి అనంతపురం నుండి రుద్రేష్ స్కూటీ లో బయలుదేరి, ఉదిరిపికొండ-శివరాంపేట గ్రామాల మధ్యలో ఒక గుట్ట వద్దకు చేరుకున్నారు. అక్కడ ఇద్దరూ చాలా సేపు మాట్లాడుకొని, విజయలక్ష్మిని చంపాలని పథకం వేసుకున్న రుద్రేష్ అక్కడ ఆమె గొంతుకు ఆమె చున్నీతోనే గట్టిగా బిగించి, ఊపిరి ఆడకుండా చేసి, ఆ తర్వాత అక్కడే ఉన్న ఒక బండ రాయి తలపై వేసి అతి కిరాతకంగా హత్య చేశాడు. ఆ తర్వాత ఆమె ఒంటిపై వున్న నగలను తీసుకొని పోయి, అదేరోజు కళ్యాణదుర్గం ముత్తూట్ ఫైనాన్స్ లో తాకట్టుపెట్టి, లక్ష రూపాయలు లోన్ తీసుకొని, అదే రోజు తన భార్య పార్వతికి బంగారు షాపులో నల్లపూసల దండకు 30,000/- రూపాయలు అడ్వాన్స్ కట్టి ఆర్డర్ ఇచ్చాడు. మరుసటి రోజు ఎల్ఈడి టీవీ కొనుక్కున్నాడు..

విజయలక్ష్మి భర్త, తన భార్య స్కూలులో ఫంక్షన్ ఉందని చెప్పి పోయి, తిరిగి రాలేదని అదే రోజు అనంతపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సదరు పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు.అయితే విజయలక్ష్మి మృతదేహం రెండు రోజుల తర్వాత ఉదిరిపికొండ-శివరాంపేట గ్రామాల మధ్యలో ఒక గుట్ట దగ్గర బయటపడింది. ఆ తర్వాత తీగలాగితే డొంక కదిలింది అన్న చందంగా, విజయలక్ష్మి సెల్ ఫోన్ మరియు సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడు రుద్రేష్ ను గుర్తించి అతనిపై కూడేరు పోలీసులు సి.ఆర్.నెం.93/2018గా ఐ.పి.సి సెక్షన్ 302, 404 క్రింద కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేసి చార్జి సీటు దాఖలు చేశారు. సాక్షులను విచారించిన పిదప రుద్రేష్ పై నేరం ఋజువు కావడంతో అతనికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ సంచలన తీర్పు వెలువరించారు.



## స్నేహితుణ్ణి కడతేర్చి పాతి పెట్టిన కేసులో ఇద్దరికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష

సాక్ష్యాధారాలు బలంగా ఉంటే తప్పు చేసిన వారు శిక్ష నుండీ తప్పించుకోలేరనేందుకు ఈ కేసు మంచి ఉదాహరణ. బాధిత వర్గం, నిందిత వర్గం... ఉభయులూ రాజీ అయినప్పటికీ శిక్ష పడేందుకు బలమైన సాక్ష్యాధారాలే కీలకమయ్యాయి...

**వివరాలు :** అనంతపురం నగరంలోని కోవూరునగర్ కు చెందిన రెడ్డి మణికంఠ ఆటో డ్రైవర్ వృత్తి ద్వారా జీవనం చేస్తూ ఉండేవాడు. ఇతనికి లింగుట్ల రాజశేఖర్, షేక్ నబీరసూల్ లు స్నేహితులున్నారు. ముగ్గురికి మద్యం సేవించే అలవాటు ఉండేది. మద్యం ఇప్పించే విషయంలో రెడ్డి మణికంఠ మిగి తా ఇద్దరు మిత్రులతో గొడవపడేవాడు. దీన్ని ఇద్దరు స్నేహితులు మనసులో పెట్టుకున్నారు. మద్యం సేవిద్దామని నమ్మించి 21-12-2019 వ తేదీ ఉద యం రెడ్డి మణికంఠను బుక్కరాయసముద్రం మండలము కొర్రపాడు గ్రామ సమీప పొలంలోకి తీసికెళ్లారు. ఫుల్ గా మద్యం సేవించాక రెడ్డి మణికంఠను సుత్తితో తలపై బాది స్నేహితుడని చూడకుండా కర్కశంగా చంపేశారు. అదే పొలంలోనే ఇనుప రాడ్ సహాయంతో గుంత తవ్వి పాతి పెట్టారు.

ఈ ఘటనపై రెడ్డి మణికంఠ తల్లి శాంతి కుమారి నాలుగవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ ఘటనపై కేసు క్రైం నంబర్ 332/2019 యు.సెకను 302,201 r/w 34 ఐ.పి.సి గా నమోదు చేసి ఛేదించారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. అనంతరం న్యాయస్థానంలో నిందితులపై చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు, ఇరు వర్గాల వాదనలు పరిశీలించిన అనంతపురం మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కోర్టు న్యాయమూర్తి శ్రీమతి సి సత్యవాణి గారు ఈ ఇద్దరిపై హత్యా నేరం రుజువు కావడంతో ఇద్దరికీ యావజీవ కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి 2000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

## కిడ్నాప్ చేసి.. బెదిరించి ఆపై హత్య చేసిన వాళ్లకు జీవితఖైదు తప్పలేదు

అనంతపురం నగరం నీరుగంటి వీధికి చెందిన భాగ్యలక్ష్మి, విజయ్ మోహన్ లు ఒకే తల్లి పిల్లలు. వీరు మంచి ధనవంతులు. ఈ విషయాన్ని కొందరు దురాశపరులు పసిగట్టారు. వీరి నుండి డబ్బు ఎలా కాజేయాలా అని తెలికి గ్రామానికి చెందిన బసిరెడ్డి, మరి కొందరు వేచి చూస్తున్నారు. 2015 సెప్టెంబర్ 12 వ తేదీ అక్క, తమ్ముడు సొంత పనిపై పామిడి వెళ్లారు. ఇదే అదనుగా భావించి ఇద్దర్నీ కిడ్నాప్ చేశారు. తొమ్మిది మంది కిడ్నాప్ లో పాల్గొని అక్క, తమ్ముడిని బంధించారు. ఆసమయంలోనే వారి బ్యాంకు అకౌంట్లో ఉన్న 47 లక్షల రూపాయలు విత్ డ్రా చేయించారు. ఈ విషయం బయటికి పొక్కితే ఇబ్బంది అవుతుందని భావించి విజయ్ మోహన్ ను 25.12.2015 వ తేదీన గొంతు నులిమి చంపి నీటి కాలువలో పడేశారు. అక్క ఇచ్చిన ఫిర్యాదుతో పామిడి పోలీసులు కేసు నమోదు చేసి నిందితులందర్నీ అరెస్టు చేశారు. ఈ కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ జరిగింది. నేరాలు దర్యాప్తు చేసే సందర్భాల్లో అత్యాధునికమైన నూతన టెక్నాలజీ వినియోగంతో శాస్త్రసాంకేతిక ఆధారాలతో పకడ్బందీగా దర్యాప్తు చేసి సాక్ష్యాలను కోర్టులో ప్రవేశ పెట్టడం... న్యాయస్థానంలో అనుభవజ్ఞులైన ప్రాసిక్యూషన్ అధికారులచే గట్టి వాదనలు వినిపించడంతో నేరం రుజువయ్యి 9 మంది నిందితులకు కఠిన శిక్షలు పడ్డాయి. తెలికి రమేష్ రెడ్డికి జీవిత ఖైదు, 5 వేల రూపాయల జరిమానా ...మిగతా నిందితులకు 7 సంవత్సరాల జైలు శిక్ష, చెరో 5 వేల రూపాయల జరిమానా విధిస్తూ గౌరవ మహిళా ట్రయల్ కేసుల కోర్టుకు 4వ సెషన్స్ అనంతపురం జడ్జి శ్రీమతి శోభారాణి సంచలన తీర్పు వెలువరించారు.

## చిన్నారులపై అత్యాచారాలకు పాల్పడే వారికి ఈ తీర్పు... ఒక కనువిప్పు

కామంతో కళ్లు మూసుకుపోయి మైనర్ బాలికలని కూడా చూడకుండా లైంగిక దాడులకు పాల్పడే వారికి ఈ తీర్పు ఒక కనువిప్పు. ఆరేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసిన వ్యక్తికి జీవిత ఖైదు పడేలా పోలీసులు కృషి చేయడం విశేషం...

### కేసు వివరాలు :

పుట్లూరులో... 03.07.2020 తేదీ మధ్యాహ్నం ఆరు సంవత్సరాలు కల్గిన ఓ బాలిక తన తల్లి దండ్రులు కూలి పనులకు వెళ్లడంతో ఇంటి ముందు ఆడుకుంటోంది. చాక్లెట్ ఇస్తానని తలారి రామాంజనేయులు ఏ మూగోడు ఆశ చూపించి తన ఇంటిలోకి తీసికెళ్లి బాలికపై అత్యాచారం చేసినట్లు బాధితురాలి అమ్మమ్మ పిర్యాదు మేరకు పుట్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. . ఈ కేసు లో గౌరవ జడ్జి శ్రీమతి రాజ్యలక్ష్మి సాక్షులను విచారించి నేరం రుజువైనందున ఈ రోజు నిందితుడికి జీవిత ఖైదు, రూ 3000/- జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. బాధితురాలకు 10, లక్షల 50 వేల రూపాయలు పరిహారం చెల్లించాలని ప్రభుత్వం ను గౌరవ జడ్జి ఆదేశించారు.







## అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి

### డిసిఒకు ఎమ్మార్పీఎస్ నాయకులు విజ్ఞప్తి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల ఉమ్మడి అనంతపురం జిల్లా డిసిఒగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జయలక్ష్మీని శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ తిరుపాలు మాట్లాడుతూ అనంతపురం ఉమ్మడి జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి డా. బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను నిర్మించాలని, గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని, జిల్లాలో విద్యార్థుల డిమాండును దృష్టిలో ఉంచుకొని గురుకుల పాఠశాలలో సీట్లు, సెక్షన్లు పెంచి ఉన్నత విద్య అందించాలని, అన్ని గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని డిసిఓను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మెచ్చిరి జయప్రకాష్, రాప్తాడు నియోజకవర్గ ఇన్చార్జి మందల పకీరప్ప, ఎస్సీ మునిసిపల్ ఉద్యోగస్తుల సంఘం నాయకుడు మన్నల ఓబులేసు, గంజి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల వ్యవహార శైలి మారాలి

### గత ప్రభుత్వంలో మాదిరిగా కూటమి ప్రభుత్వంలో కుదరదు : జనసేన పార్టీ కదిరి శ్రీకాంత్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్:** పోలీసుల వ్యవహార శైలి మారాలని జనసేన పార్టీ తాడిపత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పోలీసులు ప్రవర్తించిన తీరును మార్చుకోవడం లేదని కూటమి ప్రభుత్వం వచ్చిన అలాగే ప్రవర్తిస్తున్నారని తెలిపారు. గత సంవత్సరంలో చోరీకి సంబంధించి ఆధారాలతో సహా కేసు పెట్టినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. తాడిపత్రి డిఎస్పీ తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవడానికి, కేసులు కట్టడానికి మీకు వచ్చిన నష్టం ఏమిటని నిలదీశారు. గత ప్రభుత్వంలో స్వయంగా ప్రభాకర్ రెడ్డి ఇంటిలోకి పోయి అనుచరుల మీద దాడి చేస్తే పోలీసుల చర్యలు ఏమిటి అని ఎద్దేవా చేశారు. పోలీసులకు జీతం సరిపోక దొంగలతో పొత్తు పెట్టుకున్నారేమో వారిపై ఎటువంటి కేసులు కట్టడం లేదని ఫైర్ అయ్యారు. తాడిపత్రి లోఎలక్షన్ టైం లో గాని, ప్రభాకర్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడిలో పోలీసులు ఎటువంటి చొరవ చూపించలేదని, ఇప్పుడు కూడా ఇలాగే పని చేయాలనుకుంటే కుదరదని, ఇక్కడ నిస్పక్షపాతంగా పనిచేయాలని తెలిపారు.గతంలో వైసిపి ప్రభుత్వంలో మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి నివాసంలోకి వైసిపి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దా రెడ్డి దౌర్జన్యంగా పోయి అక్కడ ఉన్న టీడీపి కార్యకర్తలను చితకబాదిన వారిపై కేసులు నమోదు చేశారా అంటూ ప్రశ్నించారు.పెద్దవడుగూరు లో జనసేనా కార్యకర్త భూ వివాదంలో పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఎస్ఐ కి ఫిర్యాదు చేస్తే సీఐ కు చెప్పాలని దాటవేశారని మండిపడ్డారు. ఇదే విషయంపై హోమ్ మినిస్టర్ అనితమ్మకు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. పోలీసులు సక్రమంగా డ్యూటీ అయినా చేయండి లేదా బదిలీ పై వెళ్లిపోండి అంటూ ఇరుచుకుపడ్డారు.

## అక్రమ మద్యం పట్టివేత

### - 15 బాటిళ్లు స్వాధీనం



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి రూరల్ పోలీసులు అక్రమ మద్యం పట్టుబడ్డారు. మండలం పరిధిలోని బొందలదిన్నె గ్రామములో బుగ్గ రామయ్య ఇంటి ముందర శుక్రవారం ఒక వ్యక్తి భహిరంగ ప్రదేశములో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మద్యం బాటిళ్ళు అమ్ముతూ ఉండగా సదరు వ్యక్తిని అదుపులోనికి తీసుకొని అరెస్టు చేసినట్లు సిఐ శివ గంగాధర్ రెడ్డి తెలిపారు. మరియు అతని వద్ద 15 బెంగళూరు బ్రాందీ 180 ఎం.ల్ క్వార్టర్ బాటిల్లను స్వాధీనపరుచుకొని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## భారత సీనియర్ వాలీబాల్ జట్టు కోచ్ గా ఇస్మాయిల్ జబివుల్లా

### జైపూర్ కు పయనమైన రాష్ట్ర సీనియర్ మెన్ అండ్ ఉమెన్ జట్టు

### అభినందించిన అధికారులు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ వాలీబాల్ కోచ్ గా వ్యవహరిస్తున్న ఇస్మాయిల్ జబీవుల్లా ను జాతీయ సీనియర్ వాలీబాల్ జట్టు కోచ్ గా నియమించారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం విజయవాడ నుంచి రాజస్థాన్ లోని జైపూర్ వేదికగా జరుగుతున్న సీనియర్ మెన్ అండ్ ఉమెన్ వాలీబాల్ జట్లు జాతీయస్థాయి పోటీలకు పయనమయ్యాయి. ఇందులో భాగంగా ఆయన జాతీయ జట్టుకు కోచ్గా వ్యవహరించనున్నారు. విజయంతో తిరిగి రావాలని పలువురు ఆకాంక్షించారు. ఈనెల ఏడవ తేదీ నుంచి 13వ తేదీ వరకు జైపూర్ వేదికగా సీనియర్ వాలీబాల్ మెన్ అండ్ ఉమెన్ క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. విజయంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు.



## కిశోర వికాసం బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి మునిసిపల్ కమీషనర్ సబ్బి శివరామకృష్ణ , డీస్పీ రామకృష్ణుడు ఐ.సీ.డి.ఎస్ సాజిదా బేగం మరియు డాక్టర్ సుమన్ అధ్యక్షతన కిషోరీ వికాసం - బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం ఏపీ మోడల్ స్కూల్, తాడిపత్రి పట్టణంలోని నందలపాడు నందు నిర్వహించడం జరిగినది.
కార్యక్రమం లో భాగంగా తాడిపత్రి మునిసిపల్ కమీషనర్ శ్రీ సబ్బి శివరామకృష్ణ మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరం, బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం మరియు అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందని, బాల్య వివాహాలు నిర్మూలనకు ప్రతి పౌరుడు కృషి చేయుటకు ప్రతిజ్ఞ చేయాలని కోరారు.
బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.

## మట్కా నిర్వాహకుడు అరెస్ట్

### 4,800 నగదు,మట్కా చీటీలు స్వాధీనం

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి మండలం పరిధిలోని చిన్న పోలమడ గ్రామ బస్సు స్టాప్ దగ్గర బహిరంగ ప్రదేశములో శుక్రవారం అదే గ్రామానికి చెందిన వేల్పుల రంగనాయకులు అనే వ్యక్తి భహిరంగ పదేశములో కింద కూర్చొని, డబ్బులు లెక్కపెట్టుకుంటూ మరియు మట్కా చీట్టీలు, చార్ట్ చూచుకుంటూ ఉండగా సదరు వ్యక్తిని అదుపులకి తీసుకొని అరెస్టు చేసినట్లు సీఐ శివ గంగాధర్ రెడ్డి తెలిపారు.
అతని వద్ద 4,800/- నగదు మరియు 02 మట్కా చీటీలు, ఒక బాల్ పెన్ను లను స్వాధీనపరుచుకొని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## శింగనమల మండల బిజెపి అధ్యక్షునిగా బొమ్మన ఓబిరెడ్డి

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల బిజెపి అధ్యక్షునిగా బొమ్మన ఓబిరెడ్డి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. బిజేపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు ఎన్నిక నిర్వహించారు.అందులో భాగంగా ఓబిరెడ్డిని బిజేపి మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ ఆఫీసర్ గా సాకే శివశంకర్ ,జిల్లా ఉపాధ్యక్షుడు కుంచెపు గంగాధర్, జిల్లా ఐటీ కన్వీనర్ గౌతమ్ మరియు బిజేపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా బిజేపి మండల అధ్యక్షులు ఓబిరెడ్డి మాట్లాడుతూ బిజేపి మండల అధ్యక్షులుగా రెండవసారి అవకాశం కల్పించడం సంతోషకరమని తెలియజేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయాలను,సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు.నాకు అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన



**తనకల్లు, మేజర్ న్యూస్:** మండలంలోని మడ్లిపల్లి గ్రామాన్ని శుక్రవారం రాత్రి ఎస్ఐ గోపి సందర్శించి గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో రోడ్డు భద్రత, మహిళ లు, చిన్నపిల్లలపై జరుగుతున్న నేరాలను నియంత్రణ తో పాటు ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. నీకు ఏమైనా సమస్యలు ఉంటే, కొత్త వ్యక్తులు ఎవరైన గ్రామంలో సందర్శించినా తమకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ సూచించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ప్రశాంత వాతావరణంలో గడపాలని, కక్షలు గొడవలు పెట్టుకోరాదని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కలిసిన కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఉద్యోగులు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి లో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఉద్యోగులు అందరూ కలిసి ఈరోజు నూతన సంవత్సర శుభాకాంక్షలు సూపరిండెంట్ డాక్టర్ కే ఎస్ ఎస్ వెంకటేశ్వరరావుకి, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి కి మరియు ఆర్ ఎం ఓ లుకు తెలియజేయడమైనది. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ వెంకటేష్ మరియు జనరల్ సెక్రెటరీ హరి ప్రసాద్ మాట్లాడుతూ తమ యూనియన్ సమస్యలను మీ దృష్టి తీసుకొని వచ్చినప్పుడు వెంటనే పరిష్కరించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వెంకటేష్, సెక్రటరీ హరిప్రసాద్ , సభ్యులు వీణ, ఫక్రున్నీ, స్వాతి , రేణుక, ప్రశాంతి, లాల్ బి, రేణుక మొదలగు వారు పాల్గొన్నారు.



## నేడు ఆర్ట్స్ కళాశాల మైదానంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలో ఆర్ట్స్ కళాశాల మైదానంలో నేడు హనుమాన్ చాలీసా పారాయణ ప్రచార సమితి ఆధ్వర్యంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమానికి హంపి పీఠాధిపతి మరియు మంత్రాలయ పీఠాధిపతి, భవద్గీత ఫౌండేషన్ గంగాధర శాస్త్రి , శ్యాంజి డాక్టర్ కొండ నరసింహరావు దంపతులు హాజరవుతున్నారు. జై హనుమాన్ చాలీసా పోటీలు పాల్గొని విద్యార్థులకు అందరికీ బహుమతుల ప్రధానం చేయనున్నారు. హనుమాన్ స్వామి భక్తులు, నగర ప్రముఖులు మాల ధారణ స్వాములు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి ఆశీస్సులు పొందగలరనీ సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్ స్వామి, సుంకు వేణుగోపాల్, ఆకుల రాఘవేంద్ర, ఎమ్రాల్డ్ రమణ, టీచర్ ప్రసాద్, సత్యనారాయణ కామర్స్ రఘు ,మురళి, రవి, హర్షద్ జైన్, రామకృష్ణ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపిన ఎస్సీ, ఎస్టీ ప్రజా సంఘాల జేఏసీ నాయకులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎస్సీ, ఎస్టీ ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గార్లదిన్నె మండలం పోలీస్ స్టేషన్ ఎస్ ఐ మహమ్మద్ బాషా ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్సైతో కేక్ కట్ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ప్రజాసంఘాల రాష్ట్ర ఛైర్మెన్ డి..రవిరాజ్ , జిల్లా ఆదర్శరైతు కె.జయరాజ్, ఎం.కదిరెప్ప , ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, జంబులదిన్నె నాగరాజు కాంగ్రెస్ నాయకులు, కె.నాగరాజ్, ఏపీ ఎమ్మార్పీఎస్ డప్పు కళాకారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వడియంపేట విశ్వనాథ్, నరేంద్ర, కనుంపల్లి గోపాల్ కనుంపల్లి, ఆదెన్న, గార్లదిన్నె దైవత్వం,రామాంజినేయులు,ప్రతాప్,రామారావు, జంబులదిన్నె రామాంజినేయులు,గురవనల్లప్ప పాల్గొన్నారు.

## అక్రమ లేవుట్లపై రెవెన్యూ అధికారులు కొరడా

బత్తలపల్లి మేజర్ న్యూస్ : ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కొందరు సాగు భూములను లేఔట్లు వేసి క్రయవిక్రయాలను కొనసాగిస్తున్నారు.
వీటిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి స్థానిక రెవెన్యూ అధికారులకు విచారణ చేయాలని ఆదేశించడంతో తహసిల్దార్ స్వర్ణలత తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనంతపురం రోడ్డు, కదిరి రోడ్డు, బైపాస్ సమీపంలో పుట్టుగొడగళ్ల అక్రమ లేఔట్ లో ఉండడంతో గుర్తించి వెంటనే జెసిబి సహకారంతో ప్లాట్లకు వేసిన రాళ్లను తొలగించారు. ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా లేఅవుట్లేస్తే వెంటనే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లేవుట్లేసిన యజమాని వారి వద్ద ఏవైనా అనుమతులు ఉంటే తీసుకొని రావాలన్నారు.



# విద్యార్థులు ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకోవాలి





### - ఎమ్మెల్యే కందికుంట

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : నేటి ఆధునిక సమాజంలో విద్యార్థులుసాంకేతికంగా అభివృద్ధి ముఖ్య మని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఎన్పీ కుంట జడ్పీ హైస్కూల్ నందు యూనివర్సల్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రోబోటిక్ సెంటర్ ను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు. పాఠశాల పూర్వ విద్యార్థి రెబ్బ హరి ప్రసాద్ తనయుడు రెబ్బ ధృవ, గీర్వాణి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు గంగ శేఖర్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు శిరీష, సీనియర్ ఉపాధ్యాయులు రామాంజులు యాదవ్ అధ్యక్షతన జడ్పీ హైస్కూల్ నందు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న కాలం సాంకేతిక యుగం కాబట్టి విద్యార్థులు అటువైపు అవగాహన కలిగి ఉండి మంచి వైపు సాంకేతికతను అలవర్చుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఉపాధ్యాయులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. అనంతరం మండల పరిధిలోని సీనియర్ నాయకులు వెంకటరమణ పరామర్శించి ఆరోగ్య విషయాలు తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ బాబ్జాన్, రేణుక, విద్యార్థిని విద్యార్థులతోపాటు మండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు, టిడిపి నాయకులు శ్రీరాములు నాయుడు, భాష ,దండే రవి, జనసేన నాయకులు భాను ప్రకాష్, వెంకటేష్ పాల్గొన్నారు.

# మనమంతా ప్రజా సేవకులం

### - కలసి కట్టుగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం బాధ్యతగా పని చేద్దాం..
### - మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**నల్లమాడ, మేజర్ న్యూస్** : మనమంతా ప్రజాసేవ కులమని, బాధ్యతగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కలిసికట్టుగా పని చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి సూచించారు. నల్లమాడ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ సునీత భాయి అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా బాధ్యతగా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల నుంచి అనేక సమస్యలు తన దృష్టికి వచ్చాయని వాటికి అధికారులు సరైన పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం ఆలస్యం చేస్తున్న అధికారుల పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు కార్యాలయాలు చుట్టూ అదే పనిగా తిప్పుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. అధికారుల్లో ఇంకా బాగా మార్పు రావాలని సూచించారు. మరొక్కసారి ఇలాగే సమస్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసుకోవాలని అధికారులకు చురకలంటించారు. గ్రామాల్లో ప్రజలకు ముఖ్యమైన వాటిలో తాగునీరు ,విద్యుత్ ,రెవిన్యూ ,భూ తగా దాలు ,వ్యవసాయం ,ఉపాధి పనులు , గ్రామీణ రోడ్లు ,మౌలిక వసతులు, విద్య , వైద్యం ,వీధిలైట్లు తదితర సమస్యలను సత్వరమే సంబంధిత అధికారులు అక్కడికక్కడే పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశించారు. మండల కేంద్రంలో 2014లో అప్పటి స్థానిక శాసనసభ్యులు మంత్రిగా పనిచేసిన డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హయాంలో మంజూరైన 250 ఇంటి పట్టాలతో పాటు తహసీల్దార్ కార్యాలయం వెనుక వైపున ఇంటి పట్టాలు, ఇళ్ల నిర్మాణ జాబితా తనకు ఇవ్వాలని ఎమ్మెల్యే తహసీల్దార్ రంగనాయకు లకు ఆదేశించారు. అదే విధంగా పంటల బీమాను సకాలంలో ప్రీమియం చెల్లించిన రైతులకే భవిష్యత్ లో పంట నష్టపరిహారాన్ని పొందే అవకాశం ఉందని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు సరిపడే వైద్యం మందులు నిల్వ ఉంచుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. మండలంలో సాగునీటి ప్రాజెక్టులో స్థితిగతులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. వర్షా కాలంలో చెరువు గట్టు, కుంటలు కట్ట లు పటిష్టంగా ఉంచుకునేలా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సమావేశానికి హాజరు కాని అధికారులకు తక్షణం నోటీసులు ఇచ్చి వారి నుంచి సమావేశానికి ఎందుకు రాలేదో సమాధానం రాబట్టాలని స్థానిక ఎంపీడీవో విల్సన్ కు ఎమ్మెల్యే ఆదేశించారు. ఇకపై మండల పరిషత్ సమావేశాలకు హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎమ్మెల్యే హెచ్చరించారు. గ్రామాల్లో విద్యుత్ ,రెవెన్యూ ,తాగునీటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వారికి తక్షణం పరిష్కారం చూపాలని సంబంధిత అధికా రులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ అధికారులు స్థానిక నల్లమాడ సర్పంచ్ భారతి, పులగం పల్లి సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి , జడ్పీటీసీ , రామచంద్రారెడ్డి ఎంపీటీసీలు, తహసిల్దార్ రంగనాయకులు ,ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, సిఐ నరేంద్ర రెడ్డి, ఎస్సై దాదా పీర్ ,ఎంఈఓ సురేష్, హెల్త్ ఎడ్యుకేటర్ రామచంద్ర వ్యవసాయ అధికారి సుమతి ఇరిగేషన్ అధికారి శిరీష, పంచాయతీ రాజ్ సాయి తేజ, హార్టికల్చర్ అధికారి నవీన్, విద్యుత్ ఏఈ రామ సురా రెడ్డి , పశు వైద్య అధికారి రవి నాయక్, ఏపీవో సూర్య నారాయణ, వెలుగు సిసి నరసింహారెడ్డి తదితర అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ సామాజిక బాధ్యత..

### రాకేష్ ఓల్డ్ ఏజ్ హోమ్ కు సోలార్ పవర్ ప్లాంట్ అందించిన మేనేజర్ అనిల్ కుమార్




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2024-25 ఎన్ డబ్ల్యు త్రీ కర్నూల్ (ఏవో) అనంతపురం ఆర్ బి ఓ, ఎస్బిఐ తపోవనం బ్రాంచ్ వారు అనంతపురంలోని రాకేష్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ఓల్డేజ్ హోమ్ సామాజిక బాధ్యతలో భాగంగా 3 కె డబ్ల్యూ సోలార్ పవర్ ప్లాంట్ ని వితరణగా అందించినట్లు తపోవనం ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ అనిల్ కుమార్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్బిఐ రీజినల్ ఆఫీస్ అనంతపురం రీజినల్ మేనేజర్ రమేష్ బాబు, చీఫ్ మేనేజర్ శ్రీనివాస సందీప్, హెచ్ఆర్ మేనేజర్ కృష్ణ, ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ అనిల్ కుమార్ హాజరయ్యారు. సోషల్ రెస్పాన్సిబులిటీ కార్యక్రమంలో భాగంగా ఓల్డ్ ఏజ్ హోమ్ కు బాసటగా నిలిచేందుకు తాము ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు దాతలు తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన ఎమ్మెల్యే

### – ఎస్‌టియు నాయకులను అభినందించిన ఎమ్మెల్యే



నంబులపూలకుంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 తరగతి విద్యార్థుల కోసం ఎస్టియు రూపొందించిన స్టడీ మెటీరియల్ ను శుక్రవారం శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్ టి యు రూపొందించిన 10 తరగతి స్టడీ మెటీరియల్ గీర్వాణి స్వచ్ఛంద సంస్థ సహకారంతో విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం మంచి పరిణామ న్నారు. దాతల సహకారంతో ఇలాంటి విధ్యార్థులకు ఉపయుక్తమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం హర్షించదగ్గ పరిణామ న్నారు. ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు రామాంజులు యాదవ్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల కోసం ఎస్‌టియు ఎంతోమంది నిపుణులతో రూపొందించిన స్టడీ మెటీరియల్ విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అన్ని సబ్జెక్టులోని అన్ని ముఖ్యమైన పాఠ్యాంశాల నుండి ముఖ్యమైన ప్రశ్నలను స్టడీ మెటీరియల్ లో పొందుపరిచారు. పరీక్షల సమయం తక్కువగా ఉన్న నేపథ్యంలో విద్యార్థు లకు ఈ స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇందుకు సహకరించిన గీర్వాణి స్వచ్ఛంద సేవా సంస్థ వారికి జిల్లా శాఖ పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్న అన్నారు. ఈ కార్యక్రమంలో గీర్వాణి స్వచ్ఛంద సంస్థ నుంచి గంగ శేఖర్, దేవేంద్ర నాయక్, ఎంపీడీవో అంజనప్ప, ఎంఈఓ గోపాల్ నాయక్, సుబ్బారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు శిరీష, వ్యాయామ ఉపాధ్యాయులు సందీప్ జిల్లా కౌన్సిలర్ రమణ నాయక్, రహీం, గోవర్ధన్ రెడ్డి, సంపత్ కుమార్, రమణయ్య, రమణారెడ్డి, షఫీ, సుదర్శన గోపాల్, ముషీర్ అహ్మద్, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పాత బాలాజీ పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పాత బాలాజీ పాఠశాలలో శుక్రవారం విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించిన, అతిథులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన కు విద్యార్థులు ఎల్కేజీ నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థుల వరకు తయారు చేయబడిన వివిధ రూపాల్లో అట్టపెట్టెల తో రంగుల అద్ది విద్యార్థులు వాటికి రూపం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నల్లమాడ మండల విద్యాశాఖ అధికారులు వేమ నారాయణ, సురేష్ బాబు, కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి, డైరెక్టర్ స్వర్ణలత లు హాజరు కావడం జరిగింది. ఈ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలో తెలుగు సబ్జెక్టు నుంచి సోసియల్ సబ్జెక్టు వరకు ప్రదర్శన విద్యార్థులు చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా నే విద్యాశాఖ అధికారులు మాట్లా డుతూ చదువుతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించడం కోసం విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలు వీరి ద్వారా తెలుసుకో వచ్చున్నారు. అంతేకా కుండా విజ్ఞానాన్ని కూడా పెంపొదించు కోవడం లో విజ్ఞాశాస్త్ర ప్రదర్శన ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ విజ్ఞాన ప్రదర్శన తిలకించ డానికి, విద్యార్థులతో పాటు వారి తల్లిదం డ్రులు వివిధ పాఠశా లల నుండి విద్యార్థుల హాజరై తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. చిన్నారుల చేత ఇటువంటి విజ్ఞాన సదస్సును నిర్వహించడం ఎంతగానో ఆకట్టుకుం టుందన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాలల ఉపా ధ్యాయ బృందం, పర్య వేక్షణ ఎన్. మధు బాబు, జి. నాగభూషణం, గంగాద్రి, గంగిశెట్టి, అనీఫ్ పాల్గొన్నారు.

# గత సమ్మె కాలపు ఒప్పందాలకు సంబంధించిన జీవోలను అమలు చేయాలి..

### – సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున డిమాండ్



రాయదుర్గం, మేజర్ న్యూస్: గత ప్రభుత్వంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెకు స్పందించినటువంటి ప్రభుత్వం కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపి కొన్ని సమస్యలను అమలు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు , ఆ.హామీలకు సంబంధించిన జీవోలను తక్షణమే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లికార్జున డిమాండ్ చేశారు . స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు శుక్రవారం మున్సిపల్ ఔట్సోర్సింగ్ పారిశుధ్య మరియు ఇంజనీరింగ్ కార్మికులతో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట అరగంట పాటు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం కనీస వేతనం రూ.21,000 లు ఇవ్వాలని, వారికి టీఏ ,డీఏ లను అమలు చేయాలని, మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు రెండు నెలల లోపు ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, నేటికీ ఈ హామీ అమలు కావడం లేదని , వెంటనే ఆ హామీలను అమలు చేయాలని కోరారు. విధుల్లో ఉన్న ఉద్యోగులు ఆకస్మిక మరణాలు జరిగితే ,దహన సంస్కారాలకు రూ. 20వేల ను అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఈ హామీ కూడా అమలు కావడం లేదని, అదేవిధంగా మున్సిపల్ కార్మికులందరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందిస్తామని చెప్పినటువంటి హామీని అమలు అమలు చేయడం లేదని,రెగ్యులర్ కార్మికులకు మూడు సంవత్సరాలకు సంబంధించిన సరెండర్ లీవ్లను ఇవ్వాలని, పట్టణ జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, పారిశుధ్య కార్మికులకు సకాలంలో పనిముట్లను , పరికరాలను అందజేయాలని డిమాండ్ చేశారు. పై సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో సమ్మె కాలపు ఒప్పందాల అమలు కోసం రానున్న రోజుల్లో ఈ పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమానికి సీపీఎం ప్రాంతీయ కమిటీ సభ్యులు నాగరాజు, తిమ్మరాజు ,మధులు పాల్గొని మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ, నిత్యం ప్రజారోగ్యాలను కాపాడుతున్న మున్సిపల్ కార్మికుల యొక్క సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో మున్సిపల్ కార్మికులకు అండగా సీపీఎం పార్టీ మున్సిపల్ కార్మికులను కలుపుకొని పోరాటాలను కొనసాగిస్తామని తెలియజేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య వర్కర్స్ యూనియన్ అధ్యక్ష , కార్యదర్శులు తిప్పేస్వామి, మల్లేష్ , కోశాధికారి రాము, ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తిప్పేరుద్ర మరియు కార్మికులు రామంజి, నగేష్, అల్లాబకాష్, తారా నాయక్, రాము, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# ఆధిపత్య పోరుతో నిలిచిపోయిన డ్రైనేజీ కాలువ పనులు

### – నార్పల మండలంలో ఆగని టిడిపి వర్గపోరు



నార్పల,మేజర్ న్యూస్ : డ్రైనేజీ కాలువ నిర్మాణ పనుల విషయంలో అధికార పార్టీ టిడిపిలో ఇరువర్గాల మధ్య ఆధిపత్య పోరు కొనసాగింది.దీంతో బస్టాండ్ ఆవరణంలో ఉత్కంఠ వాతావరణం నెలకొంది.నార్పల పాత బస్టాండు ఆవరణంలో గాంధీ సర్కిల్ నుంచి కూతలేరు వంతెన వరకు గత కొద్ది కాలం నుండి డ్రైనేజ్ కాలువ నిర్మాణ పనులు పెండింగ్ లో ఉన్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొద్దికాలంగా బస్టాండ్ ఆవరణములో మురుగునీరు నిల్వ ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్య తీవ్రం కావడంతో డ్రైనేజీ నిర్మాణానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చారు. బస్టాండు ఆవరణంలో డ్రైనేజీ పనులు ప్రారంభం కాగానే టిడిపికి చెందిన ఇరు వర్గాలవారు పనులు తాము చేయాలంటే తాము చేయాలంటూ తమకే ఆదేశాలు ఉన్నాయంటూ వాగ్వివాదానికి దిగడంతో కొద్దిసేపు ఉత్కంఠ వాతావరణ%శీ% నెలకొంది.దీంతో ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచి ట్రాఫిక్ స్తంభించిపోయింది. వెంటనే సంఘటనా స్థలానికి శింగనమల, బుక్కరాయసముద్రం సీఐలు కౌలుట్లయ్య, కరుణాకర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు అక్కడికి చేరుకొని గుమిగూడిన జనాలను చెదరగొట్టి ట్రాఫిక్ క్లియర్ చేసి వాహనాల రాకపోకలు కొనసాగించారు. అనంతరం పోలీసుల పహారాలో కొద్దిసేపు డ్రైనేజీ పనులు కొనసాగించారు. కొద్దిసేపటి అనంతరం పనులు నిలిపివేశారు. దీంతో కాలువ నిర్మాణ పనులు కొనసాగుతాయో లేక ఆధిపత్యపోరులో పనులు అగి పోతాయా అని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# బాల్య వివాహాలను నిర్మూలించడం అందరి బాధ్యత..

### – సీడీపీఓ ఉమా శంకరమ్మ

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో కిశోర బాలికల వికాసంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సీడీపీఓ ఉమా శంకరమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శింగనమల మండల వ్యాప్తంగా గ్రామాలలో కిశోర బాలికలను చిన్న వయసులోనే బాల్య వివాహాలు చేస్తున్నారని ఇది మంచిది కాదని తెలిపారు.బాల్య వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలియజేశారు. బాల్య వివాహాలు సాంఘిక దురాచారమని అన్నారు. బాల్య వివాహాలపై బాలికల విద్య రక్షణ ,ఆరోగ్యం,అభివృద్ధికి ఆటంకమని తెలిపారు. బాలికల కళలను సహకారం చేసుకునే అవకాశాలను దూరం చేయకూడదన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అనంతరం బాల్యవివాహాలపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ వెంకటలక్ష్మి, ఏపిఎం వన్నారప్ప, అంగన్వాడి సూపర్వైజర్ ఉమాదేవి, జ్యోతి, ధనలక్ష్మి,రామాంజనమ్మ,ఉపాధ్యాయ సిబ్బంది,వెల్ఫేర్ అసిస్టెంట్లు,ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## టీచర్ల బదిలీలలో గరిష్ట సర్వీస్ 5 సంవత్సరాలు ఉండాలి

**- ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉపాధ్యాయుల బదిలీలలో ఒక పాఠశాలలో గరిష్ట సర్వీస్ 5 సంవత్సరాలు ఉండేలా మార్గదర్శకాలు రూపొందించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కి లేఖ రాసారు. ఈ సందర్భంగా నల్లపల్లి విజయ్ భాస్కర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సాధారణ బదిలీలలో ఒక పాఠశాలలో ఎనిమిది సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన సెకండరీ గ్రేడ్ మరియు స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను తప్పనిసరిగా బదిలీ చేస్తున్నారు కానీ, ప్రధానోపాధ్యాయులను మాత్రం ఒక పాఠశాలలో ఐదు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన వారిని తప్పనిసరిగా బదిలీ చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని డిపార్ట్మెంట్లలో ఒక స్థానంలో ఐదు సంవత్సరాల సర్వీసును గరిష్ట సర్వీస్ గా పరిగణించి ఉద్యోగులను బదిలీ చేస్తున్నారన్నారు. ఒక పాఠశాలలో ఉపాధ్యాయుల గరిష్ట సర్వీస్ 8 సంవత్సరాలుగా ఉండటం వల్ల పట్టణాలకు దూరంగా పనిచేస్తున్న వారు ఎప్పుడూ దూరంగానే పనిచేయాల్సి వస్తోందని, దగ్గర్లో పనిచేస్తున్నవారు ఎప్పుడు దగ్గర్లోని పాఠశాలల్లోనే పనిచేస్తున్నారు. కనుక ఎస్జిటి , స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు కూడా ఒక పాఠశాలలో గరిష్ట సర్వీస్ ఐదు సంవత్సరాలుగా నిర్ణయించాలని అలా చేసినట్లయితే ప్రతి ఉపాధ్యాయుడు ప్రతి కేటగిరి నందు (కేటగిరి 1,2,3,4) పని చేయాలనే ప్రభుత్వ సదుద్దేశం నెరవేరుతుందని అన్నారు. కావున, సాధారణ ఉపాధ్యాయులను కూడా సమదృష్టితో చూడాలని, ఉపాధ్యాయుల సాధారణ బదిలీలలో ఒక పాఠశాలలో ఐదు సంవత్సరాల సర్వీసును గరిష్ట సర్వీస్గా పరిగణించాలని, జీరో సర్వీస్ తో బదిలీలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

## రైలు ఢీకొని తెలంగాణకు చెందిన కార్మికుడి మృతి

### నగరంలోని రైల్వే స్టేషన్ లో ఘటన ఛిద్రమైన మృతదేహం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని రైల్వే స్టేషన్ లో తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తికి చెందిన పెంటయ్య అనే కార్మికుడు రైలు ఢీకొని మృతి చెందిన సంఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి రైల్వే పోలీసులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వనపర్తికి చెందిన పెంటయ్య ఇతని భార్య ఎల్లమ్మతో కలిసి రాయచూర్ నుంచి హాసన్ వెళ్లేందుకు సోలాపూర్ ఎక్స్ప్రెస్ ఎక్కాడు. శుక్రవారం ఉదయం అనంతపురం రైల్వేస్టేషన్లో రైలు దిగి రైలు పట్టాలను దాటుతున్న సమయంలో ఒక్కసారిగా వేగంగా వచ్చిన గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. అతని మృతదేహం ఛిద్రమై గుర్తుపట్టని విధంగా మారింది. దీంతో గమనించిన తోటి ప్రయాణికులు విషయాన్ని రైల్వే పోలీసులకు అందించారు. దీంతో సంఘటన స్థలాన్ని రైల్వే ఎస్సై వెంకటేష్ పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఈసీజీ టెక్నీషియన్ల క్యాలెండర్ ఆవిష్కరణ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నూతన సంవత్సరం సందర్భంగా ఈసీజీ కార్డియాలజీ క్యాట్ ల్యాబ్ రాష్ట్ర అసోసియేషన్ నూతన క్యాలెండర్లను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆర్ ఎం ఓ డాక్టర్ హేమలత, డాక్టర్ పద్మజ ఆవిష్కరించారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఈసీజీ టెక్నీషియన్ల సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టెక్నీషియన్లు రాజమ్మ, నలిని, రేణుక, శ్రీరాములు, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : బుక్కరాయసముద్రం మండలంలోని పొడరాల్ల గ్రామానికి చెందిన జాస్మిన్ (28) అనే వివాహిత ఉరేసుకొని శుక్రవారం సాయంత్రం మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. చిన్నపాటి ఘర్షణ విషయంలో తన భర్త షఫీతో కొట్లాడి తీవ్ర మనస్తపం చెందిన ఆమె ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ట్లు ఆమె భర్త తెలిపాడు. దీంతో హుటా హుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో వారి కుటుంబ సభ్యులు నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద భర్త షఫీ ని దాడికి ప్రయత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.

## మున్సిపల్ కార్మికులను దళితుల భావనతో చూసి కించపరిచిన తాడిపత్రి కమిషనర్..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : మున్సిపల్ కార్మికుల సమస్యల పైన తాడపత్రి మున్సిపల్ ఆఫీస్ ముందర ధర్నా కార్యక్రమం చేపట్టిన లిమున్సిపల్ కార్మికుల పైన అనుచిత వాక్యాలు మాట్లాడిన కమిషనర్ పై మండిపడ్డ సిఐటియు నాయకత్వం లిజిల్లా అధ్యక్షులు ఏటీఎం నాగరాజు , సిఐటియు నగర్ కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి వారు మాట్లాడుతూలి, మున్సిపల్ కార్మికులు పారిశుద్ధ్యం ఇంజనీరింగ్ సెక్షన్ రెగ్యులర్ కార్మికుల సమస్యల పైన గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అమలు చేయాలని , ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ఆక్ట్ ప్రకారం గా 21,000 /-వేతనం ఇవ్వాలని, రెగ్యులర్ కార్మికులకు బకాయి ఉన్న మూడు సంవత్సరాల సరెండర్ లీవ్ అమలు చేస్తూ, మెరుగైన12 పిఆర్సి ఇవ్వాలని, బకాయి ఉన్న డీఏలు, హెచ్ఆర్ , అమలు చేయాలని, అవుట్సోర్సింగ్ కార్మికులకు సంబంధించి, అనారోగ్యంతో చనిపోయిన కుటుంబంలో ఒకరు ఉపాధి కల్పించాలని, ఎక్సిగేసియా, డెత్ క్లైమ్ లు ఇవ్వాలని, గత ప్రభుత్వం ఇచ్చిన జీవోలు వెంటనే అమలు చేయాలని, తాడపత్రి మున్సిపాలిటీ అనుకూలంగా కార్మికుల సంఖ్యను పెంచాలని,,, మున్సిపల్ కార్మికులు అనేక సమస్యలు పెండింగ్లో ఉంటే , గౌరవంగా కమిషనర్ గారు కార్మికుల సమక్షంలో కొచ్చి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకుని సమస్యలు పరిష్కారం దిశగా నడిచేది పోయి,



నిర్లక్ష్యంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదు , అంటూ సీఐటీయు నాయకత్వం కమిషనర్ పైన మండిపడ్డం జరిగినది, కార్మిక సమస్యలు పరిష్కారం దిశగా నడచకపోతే భవిష్యత్తులో చలో తాడపత్రి అనే పేరుతో కార్మికులందరినీ , తాడిపత్రి మున్సిపల్ ఆఫీస్ ముందర పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో, సిఐటియు పట్టన, నరసింహారెడ్డి, అధ్యక్షులు రామాంజినేయులు , సిఐటియు పట్టన కార్యదర్శి జగన్మోహన్ , ఇంజనీరింగ్ సెక్షన్ అధ్యక్షులు జుబేర్ , కార్యదర్శి శ్రీరాములు, ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా ట్రెజరర్ ప్రసాద్, పారిశుధ్యం కార్యదర్శి వన్నూరప్ప, మునిసిపల్ కార్మికులందరూ పాల్గొనడం జరిగినది.

## బిఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

**హిందూపురం మేజర్ న్యూస్:** బహుజన సమాజ్ పార్టీ హిందూపురం నియోజకవర్గం శాఖ ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే 194 వ జయంతి ఉత్సవాలను ఆబాద్ పేటలోని బిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమానికి బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే మొట్టమొదట వయోజన విద్యా కేంద్రాలను స్థాపించి భారత దేశంలో శూద్ర కులాలకు చదువు ను అందించిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే,పూలే దంపతులు సత్యశోధక్ సమాజ్ ను ప్రారంభించి బాల్యవివాహాలకు, మూఢనమ్మకాలకు,సతి సహగమనానికి వ్యతిరేకంగా,వితంతు పునర్వివాహాల కొరకు మనువాద వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నడిపిన మన దేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. మహనీయులు ఆశయాలను కొనసాగించేది బిఎస్పి మాత్రమే నని మహనీయులు యొక్క జీవిత చరిత్రను పాఠ్యాంశాల ద్వారా చలనచిత్రాలు ద్వారా ప్రజలకు అందించాలన్నారు. బిఎస్పీ జిల్లా కోశాధికారి హరికుమార్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలు, మహిళలకు హక్కులు నిరాకరించబడిన దేశంలో ఆనాటి సమాజం కట్టుబాట్లను,సాంప్రదాయాలను,ఆదిపత్య వర్గాలను ధిక్కరించిన ధైర్యశీలి సావిత్రిబాయి పూలే అన్నారు . నియోజకవర్గ ఉపాధ్యక్షులు సుబ్బరాయప్ప మాట్లాడుతూ పురాతన కట్టుబాట్లను, సాంప్రదాయాలను నేటి ఆధునిక సమాజంలో పునరుద్ధరించాలనే



మనువాదపు విధానాలను వ్యతిరే కించాలన్నారు. సీనియర్ నాయకులు పెన్నాయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ముఖ్యంగా మహిళలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ముందుకు రావాలి అన్నారు. పెనుకొండ నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ మహనీయులు ఆశయాలు ఆలోచన విధానాలతో ఏర్పడిన పార్టీ బిఎస్పీ అని అందరు మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లి బీఎస్పీ పార్టీ ని అభివృద్ధి కోసంపాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు దాసరి ఈశ్వరయ్య, ఉపాధ్యక్షుడు మౌలాలి, కొట్నూరు గంగప్ప, నాయకులు మారుతి, చౌడప్ప, అంజినప్ప, నరసింహప్ప, హుస్సేన్, పల్లా నరసింహులు, చాంద్ భాషా,ఆది, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడ్డ వారికి పార్టీలో గుర్తింపు

**- ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ - బిజెపి మండల నూతన కన్వీనర్ గా అంజన్ రెడ్డి ఎంపిక**



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజలతో సత్సంబంధాలు, క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టతకు, అభివృద్ధికి కృషి చేసే సామాన్య కార్యకర్తకు సైతం బిజెపి పార్టీ తగు గుర్తింపు, ప్రాధాన్యత కల్పిస్తుందని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ధర్మవరం బిజెపి పార్టీ కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు ఆధ్వ ర్యంలో మండల నూతన కన్వీనర్ ఎంపిక నిర్వహించారు. పార్టీ ఆదేశాలు పాటిస్తూ అందరితో కలిసి మెలసి పార్టీ అభివృద్ధికి, పటిష్టతకు, ప్రజలతో సత్సంబంధాలు జరుపుకోవడానికి కృషిచేసి గుర్తింపు పొందిన కసిరెడ్డి అంజన్ రెడ్డిని భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా మండల కన్వీనర్ గా ఎంపిక చేశారు. తనపై నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలను, ప్రజా సమస్యలు పరిష్కరించడానికి అప్పగించిన బాధ్యతను ఒమ్ము కాకుండా కృషి చేస్తాన ని ఈ సందర్భంగా నూతన కన్వీనర్ గా ఎంపికైన అంజన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఆర్ఓ సాకే ఓబులేసు, ఎంపీటీసీ మంజునాథ్, సోమల ప్రకాష్, ఓబి రెడ్డి, పెద్దన్న, గంగాధర్ రెడ్డి, రాము, చిన్న కోట్ల రాజా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు జారిపడి కార్మికుడికి గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ఐదవ రోడ్డులో బేల్దారి పనులు చేసుకుంటున్న ఓబులేసు అనే వ్యక్తి ప్రమాదవశాత్తు రెండవ అంతస్తు నుంచి కిందికి జారి పడటంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. నగరంలోని శాంతినగర్ కు చెందిన అతను నగరంలో బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఉదయం పనులకు వెళ్లగ రెండవ అంతస్తులు జరుగుతున్న పనులను చేస్తున్నాడు. ఒక్కసారిగా ప్రమాదవశాత్తు పైనుంచి జారి పడటంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన అతనిని హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అతనిని పరీక్షించిన వైద్యులు అతని పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జనసేన వీర మహిళల ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు...



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం అరవింద్ నగర్ అరవింద్ ఘోష్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జనసేన పార్టీ వీర మహిళల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్కూల్ పిల్లలకు బుక్కులు, పెన్సిల్లు రబ్బర్లు, ఇతర స్టేషనరీ అందజేశారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే వివక్షత మహిళ సాధికారతపై జరిపిన అలుపెరగని పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మహిళ సాధికారతకు ఇస్తున్న ప్రాధాన్యత గురించి వివరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దేవరకొండ జయమ్మ, అనసూయ, శైలజ, సరిత తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుడిపై దాడి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : గార్లదిన్నె మండలంలోని ఇల్లూరు గ్రామంలో రాజన్న అనే వృద్ధుడిపై అతని సమీప బంధువు కృష్ణ గడ్డపారతో దాడి చేసి గాయపరిచిన సంఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. తమకు సంబంధించిన వ్యవసాయ పొలాన్ని ఆక్రమించుకునేందుకు పొలాన్ని దున్నుతుండగా అడ్డుకున్నందుకు గడ్డపారతో దాడి చేసి గాయపరిచినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. రక్తపు గాయాలు కావడంతో అతనిని హుటాహుటిన కుటుంబ సభ్యులు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

కదిరి రూరల్, మేజర్ న్యూస్: పట్టణంలోని ఎస్సీ బాలికల హాస్టల్ నందు బహుజన సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశంలో మహిళలు చదువుకోవాలన్న పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలు విద్యాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. కార్యక్రమం లో హాస్టల్ వార్డెన్ ప్రసన్నకుమారి, హరి ప్రసాద్, ఇర్ఫాన్, మనోహర ,విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ప్రేరణతో బాలికా విద్యాభివృద్ధికి కృషి చేయాలి - ఎంఈఓ వేమ నారాయణ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: తొలితరం మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే ప్రేరణతో అందరూ బాలికల అభివృద్ధికి కృషి చేయాలని ఎంఈఓ వేమ



నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సంద ర్భంగా 22 మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు వేమన ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు. సామాజిక వివక్షత, ఆటంకాలు కల్పిస్తున్న ఆ కాలంలో బాలిక విద్య అభి వృద్ధికి సావిత్రిబాయి పూలే ఎంతో కృషి చేశారని, ఆమె కృషి ఫలితంగా అని నేడు బాలికలు చదువులలో ఉన్నత స్థాయికి చేరు కున్నారన్నారు. ప్రభుత్వం, సమాజం బాలిక విద్యా వికాసానికి ఎంతో సాయం అందిస్తున్న నేటి సమయం లో బాలిక విద్యాభివృద్ధికి అందరూ కృషి చేయాలన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ రమ ణప్ప, పలు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బుక్కపట్నం మండల కేంద్రంలో సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



బుక్కపట్నం మండల కేంద్రంలో శుక్రవారం నేటి దినపత్రిక సూర్య కాలమాన్ని ఆవిష్కరించిన టిడిపి నాయకులు శ్రీ సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకోట ఆదినారాయణ, పుట్టపర్తి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షురాలు సాకే యశోద రాయుడు, అంచె మురళి, పట్టణ అధ్యక్షులు జంగం వెంకట్రాముడు, సామకోటి ఈశ్వర. తెలుగు యువత నాయకులు సుధీర్, మంజు తదితర నాయకులు పాల్గొన్నారు





నేటి దినపత్రిక సూర్య కాలమాన్ని ఆవిష్కరించిన మాజీ సైనికులు రవికుమార్ సిఆర్పిఎఫ్, మారుతి ప్రసాద్ ఎక్స్ ఆర్మీ ,కేశవ, బిల్డర్, డిష్ రాజు, సప్లయర్ శిక్షావలి సూర్య రిపోర్టర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో మున్సిపాలిటీ పన్నులు చెల్లించండి...

### - కదిరి అభివృద్ధికై పాటుపడదాం - ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ అధ్యక్షతన మున్సిపల్ రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హాజరై.. ఎమ్మెల్యే మాట్లాడుతూ కదిరి మున్సిపాలిటీ లోని ప్రజలందరూ సకాలంలో తమ బకాయిలను చెల్లించి కదిరి పట్టణ అభివృద్ధికి, సుందరీకరణకు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పట్టణంలో జరుగుతున్న అనధికార నిర్మాణాలకు సక్రమ పద్ధతిలో అనుమతి పొందాలని, అనుమతులు లేకుండా నిర్మిస్తే సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. పట్టణంలో ఇంటి పన్నులు, నీటి పన్నులు, ఖాళీ స్థలాల పై పన్నులు ప్రజలు చెల్లించకుండా బకాయి ఉన్నారన్నారు. అధిక మొత్తంలో బకాయిలు ఉన్న వందమంది పేర్లను ఫ్లెక్సీ ల పై ముద్రించి పట్టణ ప్రధాన కూడలిలో ప్రచురిస్తామన్నారు. సబ్ రిజిస్టర్



శ్రీనివాసులు మాట్లాడుతూ ఆస్తి బదలాయింపు జరిగినప్పుడు ఆస్తి పన్ను పూర్తిగా చెల్లించిన తర్వాతనే రిజిస్టర్ ఎలా జరుగునో అదేవిధంగా పట్టణంలోని ఖాళీ స్థలాలకు క్రయ విక్రయాల్లో ఖాళీగా పని చెల్లించిన తర్వాత రిజిస్టర్ చేయనున్నట్లు తెలియజేశారు. అనంతరం మున్సిపల్ ఉద్యోగులకు సంబంధించిన క్యాలెండర్ ను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే మనందరికీ ఆదర్శం

### - పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

నల్లమాడ, మేజర్ న్యూస్ : మహిళల విద్యపై ప్రప్రథమంగా ఉద్యమించిన ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే మనందరికీ ఆదర్శనీయురాలు పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. నల్లమాడ మండల కేంద్రంలోని ఆర్ డి టి కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని 30 మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో శాసన సభ్యురాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నే శాసన సభ్యురాలు మాట్లాడుతూ అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైన అన్నారు. 1831 సంవత్సరం లో జనవరి 3న సావిత్రిబాయి పూలే జన్మించారని నేటికీ 194 ఏళ్లు కావస్తోందన్నారు. స్త్రీలకు విద్య ఎంతో అవసరమని గుర్తించి విద్యపై పోరాటం చేసిన ప్రథమ మహిళ సావిత్రిబాయి పూలే పోరాట ఫలితంగానే నేడు ప్రతి మహిళ అక్షరాస్యత లో ఎంతో ముందు ఉన్నారని పేర్కొన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రతి మహిళ వారి పిల్లలను బాగా చదువుకునే విధంగా తగిన తోడ్పాటును అందించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. విద్య ఉంటేనే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి బోధన అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. తనకు ఉపాధ్యాయ వృత్తిలో రాణించాలని ఉందని అయితే తనకు అవకాశం లేకపోయింది అన్నారు. మాజీ



మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కెమిస్ట్రీ అధ్యాపకుడిగా ఎంతో సుపరిచితుడని ఆయన వద్ద ఎంతోమంది విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉన్నారని గుర్తు చేశారు. అయితే ఆయన వద్ద తాను కెమిస్ట్రీ విద్యను చదువుకోలేక పోయానని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మా మామ పల్లె రఘునాథ్ రెడ్డి వద్ద చదువుకో లేకపోయినా రాజకీయపరంగా ఓనమాలు నేర్చుకుంటున్నానని ఉపాధ్యాయులకు వెల్లడించారు. ప్రతి ఉపాధ్యాయురాలు పేద విద్యార్థులను తమ బిడ్డలగా భావించి ఉత్తమ విద్యను అందించి మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం ఉత్తమ అవార్డు పొందిన 30 మంది ఉపాధ్యాయు రాలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అవార్డుతో పాటు ప్రశంసా పత్రం మెమొంటో అందజేసి, దృశ్యా లువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ వేమ నారాయణ, సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# మినీ వాహన డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**– ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జే.రాజారెడ్డి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** మినీ వాహనాల డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డులో ఏఐటీయూసీ అనుబంధ మిని వెహికల్స్ డ్రైవర్స్ యూనియన్ స్టాండ్ బోర్డును రాజారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీలు,పిజీలు చేసిన నిరుద్యోగులు ఉద్యోగాలు రాక కుటుంబాన్ని పోషించుకోవడానికి డ్రైవర్ వృత్తిని ఎంచుకుంటున్నార,ట్రాన్స్ పోర్టు డ్రైవర్ల సంక్షేమాన్ని మాత్రం ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు,భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు తరహాలో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. లీటరు డీజిల్,పెట్రోల్ పై ప్రభుత్వాలు విధిస్తున్న చెస్సులో నుండి ఒక్క రుపాయి డ్రైవర్ల సంక్షేమ బోర్డుకు కేటాయించి డ్రైవర్ల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు, నుతనంగా యూనియన్ ఏర్పాటుచేసిన డ్రైవర్లకు



ఏఐటీయూసీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మినీ వాహనాల డ్రైవర్లు ఏఐటీయూసీ నాయకులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,నగర అధ్యక్షులు చిరంజీవి,ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు సి.రాజు,లారీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఆటో యూనియన్ జిల్లా కోశాధికారి కృష్ణనాయక్, మినీ ఆటో డ్రైవర్స్ నాయకులు పాల్గొన్నారు.

## తల్లికి వందన పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేయాలి – ఏఐఎస్ఎఫ్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం వెంటనే రాష్ట్రంలో విద్యార్థులకు తల్లికి వందనం పథకం కింద రూ.15 వేల రూపాయిలు వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హనుమంతురాయుడు, కుళ్లాయస్వామిలు డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐఎస్ఎఫ్ నాయకులు అర్ధనగ్న ప్రదర్శన చేస్తూ నిరసన తెలిపారు. హనుమంతరాయుడు కుళ్లాయిస్వామి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ప్రతి బిడ్డకు నైజ15వేలు డబ్బులు ప్రభుత్వం చెల్లిస్తుందని విద్యార్థులకు విద్యార్థుల తల్లితండ్రులకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం.. విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలలు కావస్తున్నప్పటికీ ఇంతవరకు తల్లికి వందనం పైన రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే పథకాన్ని



అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్ ,మంజునాథ్ ,జిల్లా సహాయ కార్యదర్శి చందు ,నగర ప్రధాన కార్యదర్శి ఉమా మహేష్ ,నాయకులు రాజేష్ ,మంజు ,అభి ,కార్తీక్ ,యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.ం

# తల్లికి వందనం అమలు చేయాల్సిందే...

**– ఏడాది పాటు ఎగ్గొడతామంటే సహించేది లేదు...**

**– ఈ విద్యా సంవత్సరమే తల్లుల ఖాతాలో జమ చేయాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్...**

**– కుల్లాయి స్వామి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట అర్ధనగ్నంగా నిరసన..**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రధాన పథకమైన తల్లికి వందనం పథకాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచే అమలు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట కుల్లాయి స్వామి ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నారా లోకేష్ మంత్రిగా ఉన్న విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని ఊదరగొట్టడం మినహా విద్యార్థులకు ఎంతో ఉపశమనం కలిగించే తల్లికి వందనం పథకాన్ని మాత్రం ఈ విద్యా సంవత్సరం అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేస్తామని తప్పించుకోకుండా.. ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న ఈ విద్యా సంవత్సరమే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడంలో భాగంగా ప్రతి విద్యార్థికి రూ 15000 చొప్పున జమ



చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్, మంజునాథ్, జిల్లా సహాయ కార్యదర్శి చందు, నగర ప్రధాన కార్యదర్శి ఉమా మహేష్, నాయకులు రాజేష్, మంజు, అభి కార్తీక్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు..

మడకశిర మేజర్ న్యూస్: మడకశిర మండలం లోని రేకులకుంట ఉన్నత పాఠశాలలో జరిగిన జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిజ మాట్లాడుతూ..సావిత్రిబాయి పూలే తన భర్తను గురువుగా ఎన్నుకొని ఆయన దగ్గర చదువుకొని సమాజంలో ఉన్న తనలాంటి ఆడపిల్లలను విద్యాభివృద్ధిలో ముందుకు తీసుకుపోవడం కోసం అనేక బాలికల పాఠశాలను స్థాపించారు మరియు నేటి బాలికలు సావిత్రిబాయి పూలే గారిని ఆదర్శంగా తీసుకొని ఆమె బాటలో నడవాలని ఆమె తెలియజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు గిరిజకు పాఠశాల ఉపాధ్యాయులు విజయ భార్గవి, బషీరబేగం, సాయిప్రభ, మండల యూత్ అధ్యక్షుడు వివిన్, మాలింగప్ప, మాధవరెడ్డి, వేదాచలం, కుల్లాయప్ప, దివా కర్,



రామాంజనేయులు, శివశంకర్, రాయుడు, విద్యార్థులు,కలిసి శాలువా కప్పి సన్మానించడం జరిగినది.



## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలసిన ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు స్వీకరించిన విజయానం ద్‌ను శుక్రవారం అమరావతిలోని ఆయన చాంబర్‌లో ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారుల సంఘం తరుపున పార్లమెంట్ నుండి తెచ్చిన ఒరిజినల్ భారత రాజ్యాంగం ప్రతిని అందజేశారు. సంఘం తరపున ప్రభుత్వానికి గుడ్ గవర్నెన్స్‌కు, ప్రభుత్వ లక్ష్యాలు అందుకోవడంలో సహకారం అందిస్తామని రవిశంకర్ తెలిపారు.

## నగర పాలక సంస్థలో కారుణ్య నియమకాలు చేపట్టాలి

**– కమిషనర్‌ను కోరిన ఎస్సీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : నగర పాలక సంస్థలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు కారుణ్య నియమాకాల కింద పోస్టులు ఇవ్వాలని ఎస్సీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగర పాలక సంస్థ కమిషనర్ నాగరాజును శుక్రవారం కలసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ నగర పాలక సంస్థలో అదనపు కార్మికులు జీతాలు వెంటనే మంజూరు ఏ చేయాలని, కార్మికుల జీతాల్లో ఈపీఎఫ్,ఈఎస్ఐ కట్ చేసేకునేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ తిరుపాలు , జిల్లా అధ్యక్షులు అజయ్ బాబు, ట్రెజర్ఓబులేసు ,ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మెచ్చిరి జయప్రకాష్, పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## డీపీవోకు శుభాకాంక్షలు తెలిపిన కక్కలపల్లి పంచాయతీ కార్యదర్శి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా పంచాయితీ అధికారి (డిపివో ) నాగరాజు నాయుడును శుక్రవారం చాంబర్‌లో కక్కలపల్లి పంచాయితీ కార్యదర్శి హిదయతూల్లా మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో పంచాయితీల అభివృద్ధి, పన్నుల వసూలుల్లో వేగం పెంచి విధి నిర్వహణలో మెరుగైన సేవలు



అందించాలని పంచాయితీ కార్యదర్శి యూ.హిదయతుల్లాకు డిపివో సూచించారు.

## సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి : సాకే నరేష్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకుని బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు సాకేనరేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మొదటగా సావిత్రి బాయి పూలే గారి చిత్ర పటానికి పుష్ప నివాళులు అర్పించారు, అనంతరం సాకేనరేష్ మాట్లాడుతూ, విద్యతోనే అభివృద్ధి సాధ్యం అని



నమ్మి భర్త అడుగుజాడల్లో నడిచి, సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల కోసం, మహిళల హక్కుల సాధన కోసం కృషి చేసిన మహనీయులు సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. ప్రతి ఒక్కరు వారి స్ఫూర్తిని కొనసాగించినపుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, సమసమాజ స్థాపన సాధ్యమని తెలియజేశారు. అలాగే సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని నగరంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు రంగనాయకులు, రాఘవేంద్ర, శ్రీనివాసులు, ప్రసాద్ పాల్గొన్నారు.



## టిడిపి జిల్లా కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

### - నివాళులర్పించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు

అనంతపురం మేజర్ న్యూస్ : దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, స్త్రీ విముక్తి పోరాట యోధురాలు సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను టిడిపి జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి టిడిపి జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు వెంకట శివుడు యాదవ్, శ్రీధర్ చౌదరి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీలు విద్య నేర్చుకోవడం నేరమనుకొనే కాలంలో సావిత్రిబాయి పూలే పాఠశాలలు పెట్టి స్త్రీ జాతికి విద్య నేర్పిన చదువుల తల్లి సావిత్రీ బాయి పూలే అని కొనియాడారు. భర్త మహాత్మ జ్యోతిబా పూలే అడుగుజాడల్లో నడుస్తూ అంటరానితనం, కుల వివక్ష, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. మహిళలు నేడు చదువులోనూ, అన్ని రంగాలను రాణిస్తున్నారంటే సావిత్రిబా పులే స్ఫూర్తి కారణమని తెలిపారు.సమస్త భారత స్త్రీ జాతి ఉత్సవంగా జరుపుకోవడం ధర్మమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు ముంటిమడుగు కేశవ రెడ్డి,తలారి ఆదినారాయణ, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మి నరసింహులు, శ్రీనివాసలు చౌదరి, సరిపూటీ, కృష్ణ కుమార్, కురుబ నారాయణ స్వామి, సిరిసలా రాంబాబు, నారాయణ స్వామి యాదవ్, చెరుకూరి గొర్ల సుధాకర్, పాల్గొన్నారు.

## ఎస్కేయూ, జేఎన్టీయూలకు రెగ్యులర్ వీసిలను నియమించాలి...

### ఏపీ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఎస్కేయూ, జేఎన్టీయూ యూనివర్సిటీలకు పూర్తిస్థాయిలో వైస్ ఛాన్స్ లను నియమించాలని ఏపీ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ డిమాండ్ చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై ఎనిమిది నెలల కాలం కావస్తున్న వీసీలను నియమించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికీ ఉదాహరణని ఏద్దేవా చేశారు. ఇంచార్జ్ వీసీల వలన యూనివర్సిటీ పాలన కుంటుపడుతుందన్నారు. జిల్లాలో ఉన్న ఎస్ కే యు, జేఎన్టీయూ వీసీలగా స్థానికులనే నియమించాలని, స్థానికేతరులు వీసీలుగా వస్తే యూనివర్సిటీ గురించి అవగాహన లేకపోవడం, ఇప్పుడు ఉన్న గ్రూప్ రాజకీయాల వల్లన యూనివర్సిటీ పాలన కుంతు పడుతుందని తెలిపారు.. స్థానికులనే వీసిగా నియమించడంవల్లన యూనివర్సిటీ సమస్యలు, విద్యార్థులు కావాల్సిన వసతులపైన అవగాహన ఉంటుంది కాబట్టి యూనివర్సిటీ పాలన ముందుకు కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## చేపల రమణ, చిలకమ్మ నుంచి ప్రాణ హాని ఉంది..

### - అధిక వడ్డీలతో నిలువునా మోసం చేశారు..
### - బలవంతంగా భూమి లాక్కున్నారు..
### - న్యాయం చేయలంటూ బాధితురాలు శోభారాణి వేడుకోలు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అధిక వడ్డీలతో తనను మోసం చేయడమే కాకుండా నా భూమిని బుక్కరాయసముద్రం చెందిన చిలకమ్మ, చేపల రమణలు బలవంతంగా లాక్కున్నారని, వారి నుంచి తనకు ప్రాణ హాని ఉందని బాధితురాలు శోభారాణి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నగరంలోని స్థానిక ప్రెస్క్లబ్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాధితురాలు శోభారాణి మాట్లాడుతూ.. చిలకమ్మ నుంచి లక్ష రూపాయల అప్పు తీసుకుంటే.. 50 లక్షల రూపాయలకు పైగా వడ్డీ వసూలు చేశారని, దీనికి తోడు తమ కుటుంబానికి చెందిన రెండు ఎకరాల భూమిని బలవంతంగా చిలకమ్మ అన్న చేపల రమణ పేరున రాయించుకున్నారని వాపోయారు. చేపల రమణ నుంచి తమ భూమిని తమకు విడిపించి.. న్యాయం చేయాలని కోరారు. తాము చిలకమ్మ వద్ద నుంచి తీసుకున్న అప్పును.. భూమి అమ్మి తప్పకుండా చెల్లిస్తామన్నారు. సకాలంలో వడ్డీ చెల్లించలేదని తమ ఇంటికి వచ్చి చిలుకమ్మ కుటుంబ సభ్యులు అల్లరి చేశారన్నారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీకి కూడా ఫిర్యాదు చేశామని, అయితే తమ కేసుకు సీఐకి బదలీ చేశారన్నారు. నూతన సంవత్సర వేడుకలు ఉన్నందున రెండు రోజులు తర్వాత తప్పకుండా న్యాయం చేస్తామని సీఐ హామీ ఇచ్చారన్నారు. అయితే చిలకమ్మ కుటుంబ సభ్యులు మాత్రం తమ పరువును బజారుకీడ్చి.. తమను భయభ్రాంతులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చంపుతామని బెదిరింపులకు దిగారని, తన భర్త అనారోగ్యంతో బాధపడుతున్నాడని, తాను ఏమి చేయాలో తెలియక తన స్నేహితురాలు ఇంట్లో తల దాచుకున్నట్లు వాపోయింది. ఈ విషయంలో పోలీసులు జోక్యం చేసుకొని వెంటనే తమకు న్యాయం చేయాలని శోభారాణి పోలీసులను కోరారు.

# భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి జిల్లా కేంద్రం హనుమాన్ సర్కిల్ నందు భారతీయ జనతా పార్టీ పుట్టపర్తి టౌన్ అధ్యక్షుడు కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి రైతు కళ్ళల్లో ఆనందం చూడాలని వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరిచే విధంగా ఆలోచించి గొప్ప సంకల్పంతో ప్రస్తుతం ఇస్తున్న పియం కిసాన్ 6000 వేల రూపాయలు నుంచి 10000 వేల రూపాయలు పెంచిన ఘనత నరేంద్ర మోడీ దే నని తెలిపారు. రైతులకు మిఠాయిలు పంచడం జరిగింది. ఇది రైతుల పక్షాన నిలబడే ఎన్డీఏ ప్రభుత్వం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లగీత ఫెడరేషన్ కన్వీనర్ హరికృష్ణ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి రాజారెడ్డి జిల్లా మీడియా కన్వీనర్ జ్యోతి



ప్రసాద్ జిల్లా కోశాధికారి సురేంద్ర బాబు జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ బాలగంగాధర్ జిల్లా దళిత మోర్చా కార్యదర్శి గంగిశెట్టి, నారాయణ, సోకే రామాంజనేయులు, సత్యమైయ్యా, లక్ష్మీనారాయణ నాయక్, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## చీపులేటి ప్రాథమిక పాఠశాలలో ఎస్ఎంసి సభ్యులకు శిక్షణ కార్యక్రమం..



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర పట్టణ పరిధిలో గల చీపులేటి ప్రాథమిక పాఠశాల నందు ఈనెల ఆరవ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు ఎస్ఎంసి సభ్యుల శిక్షణ కార్యక్రమం ఉంటుంది ఈ శిక్షణా కార్యక్రమానికి ఎస్ఎంసి సభ్యులు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని చీపులేటి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు మర్యాద పూర్వకంగా తెలిపారు.

## అనంతలో రాష్ట్రస్థాయి అంధుల క్రికెట్ పోటీలు ప్రారంభం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ఆర్డిటి ఫ్రీడమ్ మైదానం వేదికగా రాష్ట్రస్థాయి అంధుల క్రికెట్ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి భారత అందుల క్రికెట్ జట్టు కెప్టెన్ అజయ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లూయి బ్రెయిలీ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా అందుల ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహించడం గర్వకారణమనీ కొనియాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు.

## పవర్ లిఫ్టింగ్‌లో బంగారు పథకం సాధించిన బుక్కపట్నం విద్యార్థి



బుక్కపట్నం మేజర్ న్యూస్ : స్కూల్ గేమ్స్ అండర్ 17 పవర్ లిఫ్టింగ్ పోటీలు విజయవాడలో కృష్ణలంక గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు జరిగాయి ఇందులో బుక్కపట్నం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థి గణేష్ రెడ్డి పదవ తరగతి. అండర్- 17 విభాగంలో 82 కేజీల. క్యాటగిరి 250 కేజీలు రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించాడు. గత సంవత్సరం అండర్ 17 లో వెయిట్ లిఫ్టింగ్ లో కూడా సిల్వర్ మెడల్ సాధించాడని .ఫిజికల్ డైరెక్టర్ బి నాగరాజు తెలియజేశారు. బంగారు పథకాన్ని సాధించిన విద్యార్థిని ప్రధానోపాధ్యాయుడు కె జగదీశ్ ఉపాధ్యాయ బృందం. అభినందనలు తెలియజేశారు.

## రాప్తాడు ఉన్నత పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాప్తాడు లో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు సాంబ శివ అధ్యక్షతన జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్పర్సన్ లక్ష్మీదేవి, సీనియర్ ఉపాధ్యాయిని రోజారమణి, రాజరాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ఆముదాల గొంది హైస్కూల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు..



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర మండలం ఆముదాల గొంది గవర్నమెంట్ హై స్కూల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఈరేష్ మాట్లాడుతూ.. విద్య కోసం స్త్రీల హక్కుల కోసం బాల్యవివాహాలు సతీ సహగమనానికి వ్యతిరేకంగా పోరాటం జరిపిన తొలి మహిళ సావిత్రిబాయి పూలే మరియు తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా చరిత్రలో నిలిచిపోయిన ఏకైక మహిళ సావిత్రిబాయి పూలే అంటూ విద్యార్థిని విద్యార్థులకు ఆమె గొప్పతనం మరియు ఆమె జరిపిన పోరాటాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లా శాఖ. పుట్టపర్తి మండల వనరుల కేంద్రంలో జాతీయ మహిళా ఉపాద్యాయ దినోత్సవా న్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ 2 బి.ప్రసాద్ గతో కలసి వైయస్సార్ టి. ఏ సత్య సాయి జిల్లా అధ్యక్షులు పివి రమణారెడ్డి విశ్రాంత ఉపాధ్యాయులు బి. వెంకట రత్నం ఉపాధ్యాయులు రజనీకాంత్ రెడ్డి,సునీత, శకుంతల రాధారాణి, రేణుకా ప్రశాంతి,వనిత ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు .ఈ సందర్భంగా జ్యోతీ రావు పూలే మహిళలకు విద్యకు చేసిన సేవలను కొనయాడారు. నేడు మహిళలు సమాజంలో అగ్రభాగాన వుండడానికి కారణం వారే నని గుర్తు చేశారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

